
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 29, జులై 2024 | 16 పేజీలు

## యాదగిరీషుని సేవలో ప్రముఖులు



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :
యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై వేంచేసి ఉన్న స్వయంభు శ్రీలక్ష్మీనరసింహా స్వామివారిని ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఎం.డీ వీ.సజ్జనర్, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డిలు విరివిగా ఆదివారం దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు దేవస్థాన మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేక దర్శన ఏర్పాట్లను చేశారు. అనంతరం ఆశీర్వచన మండపం వద్ద వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. కార్యనిర్వహణాధికారి భాస్కరరావు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.



2లో...

# స్థానిక సమరంపై ఫోకస్

- ఓటర్ల జాబితాలు అందగానే ప్రక్రియ ప్రారంభం
- గ్రామాల్లో నెలకొన్న ఎన్నికల హడావుడి
- రిజర్వేషన్‌లపై కొనసాగుతున్న చర్చ
- బీసీ కుల గణన లేనట్లే?

ప్రభాతవార్త, సూర్యాపేట:
స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వము గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఎన్నికల ప్రక్రియ ప్రారంభించేందుకు అధికారులు సమయతమవుతున్నారు. అక్టోబర్, నవంబర్ మాసాల్లో ఎన్నికలు జరిపేందుకు ప్రభుత్వము సిద్ధమవుతుంది. ఈసీఐ నుంచి ఓటర్ల జాబితా అందిన వెంటనే ఆయా స్థానిక సంస్థలకు తగినట్లుగా ఓట్ల జాబితాలు రూపొందించనున్నారు. బీసీ కమిషన్ తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని కోరారు. కొత్త ఓటర్ల జాబితా కేంద్ర ఎన్నికల సంఘం నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘానికి రావాల్సి ఉంది.



2లో...

# కోణం ఫౌండేషన్ కృషికి జయహో

**రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

నల్లగొండ అర్బన్, జూలై 28,ప్రభాతవార్త:
సుస్థిర వ్యవసాయ పద్ధతులను అవలంభించి అధిక దిగుబడులను సాధించేలా రైతులను ప్రోత్సహించేందుకు కోణం ఫౌండేషన్ నేతృత్వంలో రూపొందించిన 'కృషి' కార్యక్రమము ఎంతో అభినందనీయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రశంసించారు.



# రెండో విడత రుణమాఫీ

ప్రభాతవార్త, సూర్యాపేట :
రెండవ విడత రుణమాఫీ సూర్యాపేట జిల్లాలోని సుమారు 70వేల మంది రైతులకు రూ.లక్ష నుంచి రూ.50వేల వరకు ఉన్న పంట రుణం మాఫీ చేయబడుతుందని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్‌పవార్ తెలిపారు. 30వ తారీఖు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ కార్యాలయంలో రెండో విడత రుణమాఫీ కార్యక్రమం అధికారికంగా ప్రారంభించి అదే రోజున అర్హులైన రైతుల అకౌంట్‌లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లాలో కలెక్టరేట్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు లబ్ధిపొందిన రైతులతో పండుగ వాతావరణంలో నిర్వహించబడుతుందని, కావున ప్రజాప్రతినిధులు, లబ్ధిపొందిన రైతులు, అధికారులు, మీడియా ప్రతినిధులు హాజరు కావాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# వీధి వ్యాపారుల వద్ద ఖాకీల జులుం

- బజ్జీలు, పండ్లు, కూరగాయల దుకాణాలు లక్ష్యం
- ముగ్గురి హోం గార్డుల ఆగడాలు
- హోం గార్డుల దందాను నిలదీసిన మహిళ



నేరేడుచర్ల జూలై 28 ప్రభాతవార్త:
ఎండకు, వానకు అరకొర వసతులతో కూరగాయలు, బజ్జీలు, పాలు అమ్ముకునే చిరు వ్యాపారుల వద్ద నుండి స్థానిక హోం గార్డులు జులుం చేసి ఉచితంగా తీసుకు వెళుతుండటంతో ఆదివారం నేరేడుచర్లలో కూరగాయలు విక్రయించే మహిళ వ్యాపారి తట్టుకోలేక నిలదీయడంతో వెలుగులోకి వచ్చింది.

2లో...

# స్థానిక సమరంపై ఫోకస్

**మొదటి పేజి తరువాయి...**

ఈసీఐ నుంచి ఓటర్ల జాబితా అందిన వెంటనే వారం రోజుల్లో స్థానిక సంస్థలకు తగిన విధంగా ఓటర్ల జాబితాలను రూపొందించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వము బీసీల కుల గణన చేస్తామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతము సమయం లేనందున బీసీ కుల గణన చేయటము ఇబ్బందికరంగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికలకు సమయము తక్కువగా ఉండటంతో కులగనన చేయడము వీలు పడదు. కుల గణన ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీల జనాభా లెక్కించి ఆయా వర్గాల వారీగా స్థానిక రిజర్వేషన్లు ఖరారు చేయడము చాలా సమయము పడుతుంది. ఈ క్రమంలో లోక్సభ ఎన్నికల సందర్భంగా జారీ చేసిన ఓటర్ల జాబితా ఆధారంగా రిజర్వేషన్లు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. గ్రామపంచాయతీలు, మండల, జిల్లా ప్రజా పరిషత్‌లకు అనుగుణంగా ఓటర్ల జాబితాలను రూపొందించి పంచాయతీరాజ్ శాఖ ద్వారా కాస్ట్ ఎన్యుమరేషన్ పద్ధతుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్‌లపై స్పష్టత సాధించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. ఓటర్ల జాబితాలో అందగానే అందుకు అనుగుణంగా రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ ఆధ్వర్యంలో ప్రక్రియను వేగవంతం చేయనున్నారు. రిజర్వేషన్లు ఖరారు కాగానే ఎన్నికల తేదీలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ప్రభుత్వము తెలియపరచనుంది. రాష్ట్ర ఎన్నికల సంఘము సాధ్యమైనంత తొందరలో ప్రక్రియను పూర్తిగా నుంచి ఎన్నికలను నిర్వహించనుంది. అక్టోబర్, నవంబర్ మాసాల్లో ఎన్నికలు జరుగుతాయని ప్రభుత్వము ప్రకటించడంతో గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. రిజర్వేషన్‌లపై చర్చలు కొనసాగుతున్నాయి. ఏ గ్రామము ఏ రిజర్వేషన్ అవుతుందో చర్చిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోలాహలము ప్రారంభమైంది. ముందుగా గ్రామ పంచాయతీలకు ఎన్నికలను నిర్వహించిన తర్వాతే మండల పరిషత్, జిల్లా పరిషత్తులకు ప్రభుత్వము ఎన్నికలు నిర్వహించనుంది. పరిస్థితులను చూస్తే అర్ధమవుతుంది. రాష్ట్రంలో గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన ఈ ఏడాది ఫిబ్రవరి 2న ప్రారంభమైంది. ఆరు మాసాలు పూర్తికా వస్తుంది. ఈ క్రమంలో ఎన్నికలను ముందుగా గ్రామపంచాయతీలకే నిర్వహించేలా ప్రభుత్వము కసరత్తు చేస్తుంది. ప్రత్యేక అధికారుల పాలనలో సమస్యలు తిష్ట వేయడం, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడంతో ప్రభుత్వం కూడా ఎన్నికలు నిర్వహించేందుకు నిర్ణయించింది. అక్టోబర్ నాటికి ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికల బరిలోకి కాంగ్రెస్ దిగేందుకు వ్యూహాత్మకంగా ముందుకెళ్తుంది. ఇప్పటికే మహాలక్ష్మి, గృహ జ్యోతి పథకాలను అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. రూ. 2లక్షల రుణమాఫీ కూడా జరుగుతుంది. ఎన్నికల నాటికి ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నిటిని అమలు చేసి ఎన్నికల రంగంలోకి దూకేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుంది. నల్లగొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీలో, సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలో, యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ప్రస్తుతము ప్రత్యేక అధికారుల పాలనలో నడుస్తున్నాయి. ఇదిలా ఉండగా నల్లగొండ జిల్లాలో 31 జెడ్పిటీసీలు, 349 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 23 జెడ్పిటీసీ స్థానాలు, 235 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 జెడ్పిటీసీ స్థానాలు, 168 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. మూడు జిల్లా పరిషత్తులు ఉన్నాయి. గ్రామపంచాయతీల ఎన్నికలు పూర్తయిన తర్వాతే జెడ్పిటీసీ, ఎంపీటీసీ, జిల్లా పరిషత్ ఎన్నికలు జరిపేందుకు ప్రభుత్వము సుముఖంగా ఉంది. మండల ప్రజా పరిషత్తులు జూలై 3 నుండి ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళ్లాయి. జిల్లా ప్రజా పరిషత్తులు జూలై నాలుగు నుంచి ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళ్లాయి. ప్రస్తుతము మండల, జిల్లా ప్రజా పరిషత్‌లో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. ఆరు నెలల వరకు అధికారుల పాలన కొనసాగే అవకాశం ఉండడంతో ముందుగా గ్రామపంచాయతీలకే ఎన్నికలను ప్రభుత్వము నిర్వహించనుంది. ఒకేసారి అన్ని ఎన్నికలు నిర్వహించకుండా దశలవారీగా నిర్వహించి ఆధిపత్యాన్ని చాటుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1740 గ్రామపంచాయతీలు ఫిబ్రవరి 2 నుంచి ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్నాయి. ప్రత్యేక అధికారుల పాలన 6 నెలలు దాటితే కేంద్ర ప్రభుత్వం వచ్చే నిధులు నిలిచిపోతాయని అధికారులు అంటున్నారు. ఈ క్రమంలో ముందుగా గ్రామపంచాయతీ ఎన్నికలే నిర్వహించనున్నారు. కులగుననకు ఐదు నెలలు సమయము పట్టనుంది. దీంతో అనుకున్న సమయంలోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేము కాబట్టి ఓటర్ లిస్ట్‌ల ప్రకారమే ముందుకెళ్లేందుకు ప్రభుత్వము సిద్ధమయింది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్‌లను బీఆర్ఎస్ ప్రభుత్వం తగ్గించింది. కులగనలతో బీసీ ఓటర్ల వివరాలు ప్రకటించి రిజర్వేషన్‌లను పెంచాలని కాంగ్రెస్ ప్రభుత్వము భావించింది. కులగనన చేసేందుకు సమయం లేకపోవడంతో ఎన్నికల కమిషన్ నుంచి వచ్చిన ఓటర్ల జాబితాల ప్రకారము వివరాలను బీసీ కమిషనర్‌కు అందజేయనున్నారు. బీసీ రిజర్వేషన్ల 50 శాతానికి మించి ఉండకూడదు. ఉంటే సమస్యలు ఉత్పన్నం కానున్నందున ప్రభుత్వము అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటుంది. గ్రామాల్లో స్థానిక సమరంపై వివిధ పార్టీల శ్రేణులు దృష్టి సారించనున్నారు. ర్విజర్వేషన్‌లపై చర్చలు కొనసాగుతున్నాయి. అక్టోబర్, నవంబర్ మాసాల్లో ఎన్నికలు జరగనున్నందున ఇప్పటినుంచే వివిధ పార్టీల నాయకులు ఎన్నికలపై దృష్టి సారించి వ్యూహాత్మకంగా వ్యవహరించేందుకు పావులు కదుపుతున్నారు.

# వీధి వ్యాపారుల వద్ద ఖాకీల జులుం

**మొదటి పేజి తరువాయి...**

రోజురోజుకు పెరుగుతున్న కూరగాయల ధరలు, దుకాణాల అద్దెలతో రోజంతా కష్టపడినా రోజు కూలీ మందం లాభం రాగా పోలీసులు ఈ విదంగా తీసుకెళుతుండటంతో వచ్చిన కొద్ది లాభం కూడా మిగలడం లేదని చిరు వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎస్ఐ పేరు చెప్పి స్థానిక పోలీస్ స్టేషన్‌కు చెందిన ముగ్గురు వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కూరగాయల వ్యాపారులు, పాలు, పండ్లు, బజ్జీలు, చికెన్, మటన్ ఇలా అన్ని రకాల వీధి వ్యాపారులను బెదిరిస్తూ వసూళ్లకు పాల్పడుతున్నారని బహిరంగంగా బాధితులు ఆవేదన వెలిబుచ్చుతున్నారు. ఆదివారం స్థానిక హుజూర్‌నగర్ రోడ్డులో కూరగాయల వ్యాపారం నడుపుకుంటున్న ఒక దుకాణం వద్దకు ఓ హోంగార్డ్ వెళ్లి తనకు నచ్చిన నాలుగు, ఐదు రకాల కూరగాయలు తూకం వేయకుండానే సంచిలో వేసుకొని ఎస్ఐ పేరు చెప్పి వెళ్లి పోతుండటంతో మహిళ అడ్డుకుంది. నెలలో ఎన్నిసార్లు వస్తావు గతంలో నాలుగైదుసార్లు ఎస్ఐగారి పేరు చెపితే ఇచ్చాం కదా మళ్లీ మళ్లీ ఉచితంగా ఇవ్వాలంటేమేము బతికేది ఎట్లా..పదా మీ ఎస్ఐ గారిని అడుగుదామని మహిళ వ్యాపారి వాదనకు దిగడంతో విషయం వెలుగు చూసింది. మహిళ గట్టిగా నిలదీయడంతో ఓవంద నోటు చేతిలో పెట్టి జారుకునా న్నడు. ఆనోటా ఈ నోటా మిగిలిన వీధి వ్యాపారులకు తెలియడంతో మా వద్ద కూడా ఇలాగే వసూళ్లకు పాల్పడ్డారని విలేకరుల ఎదుట గోడు వెల్లబోసుకున్నారు. రోడ్డు వెంట ఎండనక, వాననక వ్యాపారం చేసుకుంటున్నామని వారు అడిగినవి ఇవ్వకపోతే వేధింపులకు గురి చేస్తారేమోనని భయపడి తమకు నష్టం జరిగినా ఫర్వాలేదనే భయంతో ఇవ్వక ఇంకేం చేస్తామని ఆవేదన వెలిబుచ్చారు. వీధి వ్యాపారులపైన పోలీసుల ప్రతాపం ఏమిటని పలువురు ఆశ్చర్యం, అసహనం వ్యక్తం చేశారు. ఆరా తీస్తే వసూళ్లకు దందాకు పాల్పడిన ఈ ముగ్గురు హోం గార్డులని తెలిసింది. ముగ్గురు హోం గార్డులు ఇదే దందా నడుపుతున్న స్టేషన్‌లోని మిగతా సిబ్బంది మాత్రం తమకు ఏమీ తెలియదంటూ పెదవి విరుస్తున్నారు. మాంసం తీసుకు వెళుతున్నపుడు ఉల్లిగడ్డలు, టమాటాలు, కొత్తిమీర, పుదీనా కూడా ఉచితంగా తీసుకు వెళుతున్నారంటూ ఆకు కూరలు అమ్ముకునే వారు చెపుతున్నారు. ఇంత దందా నడుస్తున్నా ఏమీ తెలియనట్లు ఉండటం వల్ల పట్టణవాసులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజులుగా ఈ విషయంపై పట్టణంలో చర్చ సాగుతున్నా అధికారులకు మాత్రం తెలియకపోవడం గమనార్హం. తెలియదా.. తెలిసినా ... ఊరుకున్నారా అనే విషయంపై వ్యాపారులు గుసగుసలాడుతున్నారు. ఈ సంఘటనపై ఉన్నతాధికారులు పూర్తిస్థాయి విచారణ చేపడితే మరికొన్ని వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**ఎస్ఐ రవీందర్ నాయక్ వివరణ...** హోం గార్డులు వీధి వ్యాపారులను వేధిస్తూ వసూళ్లకు పాల్పడినట్లు తన దృష్టికి రాలేదని ఈ విషయంపై విచారణ చేసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానన్నారు.



# కోణం ఫౌండేషన్ కృషికి జయహో



**మొదటి పేజి తరువాయి...**

హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తన నివాసంలో ఆదివారం ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర రైతాంగానికి భరోసా ఇచ్చే 'కృషి' కార్యకమాన్ని మంత్రి అధికారికంగా ప్రారంభించారు. విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించి మాతృదేశంపై మమకారంతో కోణం ఫౌండేషన్‌ను స్థాపించి కృత్రిమ మేధస్సు ఉపయోగిస్తూ 'కృషి' పేరుతో రైతులకు తోడ్పాటును అందిస్తున్న వ్యవస్థాపకుడు సాందీప్ కోణంను ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి అభినందించారు. దేశ ప్రగతికి వెన్నె ముకగా నిలిచిన వ్యవసాయరంగానికి కృషి' చేస్తున్న కోణం ఫౌండేషన్‌కు ప్రభుత్వం ఎల్లవేలలా పూర్తి సహకారాన్ని అందిస్తుందన్నారు. ఈసందర్భముగా కోణం ఫౌండషన్ వ్యవస్థాపకులు సాందీప్ కోణం ఫౌండేషన్‌లో అంతర్భాగంగా ఉన్న 'కృషి' లక్ష్యాలను అమలుచేస్తున్న తీరును విశదీకరించారు. జీవవైవిద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రకృతి పరిరక్షణలో భాగస్వామ్యం వహిస్తూ 'కృషి' కార్యక్రమాలతో రైతులకు స్వచ్ఛందంగా సేవలందిస్తున్నామన్నారు. పునరుత్పత్తి వ్యవసాయంలో భాగంగా పంట మార్పిడి విధానాల ద్వా రా వ్యవసాయ అవశేషాల నిర్వహణతో పాటు సమగ్ర యాజమాన్య పద్ధతులను అవలంభిస్తున్నట్లు వివరించారు. ఇప్పటికీ నల్గొండ జిల్లాలో ప్రాథమిక స్థాయిలో ఎంపిక చేసిన 31 గ్రామలకు చెందిన 2500 రైతులకు సూచనలు సలహాలు ఇస్తూ వారు అధిక దిగుబడులు సాధించేలా కృషి చేస్తున్నామన్నారు. గడిచిన 8 సంవత్సరాలుగా భారతీయ రైతాంగం స్థితిగతులను అంచనా వేస్తూ వ్యవసాయ రంగంలో దిగుబడులను పెంచుటకు దోహదపడే యాప్‌లను రూపొందించినట్లు వివరించారు. ఇది ఒడిశాలోని రాయగడ్, నాయగడ్ రైతులకు ఎంతగానో ఉపకరించిందన్నారు. ఈకార్యక్రమంలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ సీఈఓ ఎం.వి. గోనారెడ్డి, కోణం ఫౌండేషన్ ప్రతినిధులు మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

**మఠంపల్లి జూలై 28 ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్య లు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శాకాంబరి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన తిరుపతమ్మ

**మఠంపల్లి జూలై 28 ప్రభాతవార్త:** మండలకేంద్రంలోని శ్రీలక్ష్మి తిరుపతమ్మ దేవాలయంలో ఆషాఢమాసం సందర్భంగా అమ్మవారు శాఖాంబరి అలంకారంలో భక్తులకు దర్శనమిచా చ్చరు. గుడి పూజారి వీరయ్య స్వామి ఆధ్వర్యంలో పూజా కార్య క్రమాలను ఘనంగా నిర్వహించారు. అమ్మవారు శాఖాంబరిదేవి అలంకారంలో దర్శనమివ్వడంతో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకొని తరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.



# పిఆర్‌టియు టిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షునిగా మోటె సత్తయ్య





*చౌటుప్పల్, జూలై 28 ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లా పిఆర్‌టియు టిఎస్ గౌరవ అధ్యక్షునిగా మోటె సత్తయ్య నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, జిల్లా అధ్యక్షులు జి.రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకటయ్యల చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. చౌటుప్పల్ మండలం తంగడపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సత్తయ్య గత 40 సం.రాలుగా పిఆర్‌టియు సంఘానికి ప్రతినిధిగా వ్యవహారిస్తూ ఈ ప్రాంత ఉపాధ్యాయులకు అండగా నిలిచారు. చౌటుప్పల్ మండల అధ్యక్షునిగా, జిల్లా అధ్యక్షునిగా, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా సమర్ధవంతంగా పనిచేశారు. ఉపాధ్యాయ సంఘానికి సత్తయ్య అందించిన సేవలను గుర్తించి గౌరవ అధ్యక్షునిగా నియమించినట్లు వారు తెలిపారు. కాగా జిల్లా గౌరవ అధ్యక్షునిగా నియమితులైన మోటె సత్తయ్య మాట్లాడుతూ నాకు అప్పగించిన బాద్యతలను, ఉపాధ్యాయులకు, విద్యార్థుల విద్యాభివృద్ధికి, పాఠశాలల మౌళిక సవతుల కల్పనకు తనవంతు శక్తి వంచన లేకుండా పాటుడ పతానన్నారు. తనకు ఈ పదవిని అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు పి.శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి.కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, జిల్లా నాయకలుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాగా మోటె సత్తయ్య పిఆర్‌టియు టిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షునిగా నియమితులైన సందర్భంగా ఆ సంఘం నాయకులు బల్లా ఉందర్‌రావు, కరుణాకర్‌రెడ్డి, సురేందర్‌టెడ్డి, సోమరాజు, కోమటిరెడ్డి మాధవరెడ్డి, కిషోర్, మేడి యాదయ్య, నర్సయ్య, విశ్వనాథం, భాస్కర్, ఉపేందర్, రాజిరెడ్డి, నరేందర్‌రెడ్డి, పి.కృష్ణలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*చింతపల్లి ప్రభాతవార్త:*



చింతపల్లి మండలం వింజమూరు ఎక్స్‌రోడ్డు వద్ద రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వింజమూర్ ఎక్స్‌రోడ్డు వద్ద అదే గ్రామానికి చెందిన రామావత్ కేశవులు(60)రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ వెళ్తున్న షిఫ్ట్ బ్రిజాకార్ అతివేగంతో అతనిని ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు భార్య, ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. వ్యవసాయ కూలీ పనులు చేస్తూ జీవనం సాగించే వారని ఒక కుమారుడు పూర్తి అంగవైకల్యం కలవడానికి స్థానికులు తెలిపారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యాదయ్య తెలిపారు.

# ఎల్ఐసి ఉద్యోగులకు పాత పెన్షన్ పథకంను వర్తింపజేయాలి

**: అన్నెబోయిన రమేష్**

*చౌటుప్పల్, జూలై 28 ప్రభాతవార్త*



ఎల్ఐసి ప్రీమియంపై విధించిన 18 శాతం జిఎస్‌టిని రద్దు చేసి ఎల్ఐసి ఉద్యోగులకు పాత పెన్షన్ పథకంను వర్తింపజేయాలని ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ చౌటుప్పల్ బ్రాంచ్ అధ్యక్షులు అన్నెబోయిన రమేష్ డిమాండ్ చేశారు. యూనియర్ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా ఆయన ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ చౌటుప్పల్ ఎల్ఐసి కార్యాలయానికి సొంత భవనం లేక పాలసీ దారులలు ఇబ్బందులకు గురైతున్నారని, కార్యాలయానికి సొంత భవన నిర్మాణంకు స్థల సేకరణ కోసం స్థానిక ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఆయన కోరారు. కాగా నూతన అధ్యక్షునిగా నియమితులైన రమేష్‌కు పలువురు ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డివిజన్ సెక్రటరీ రఘు, చౌటుప్పల్ బ్రాంచ్ నూతన కార్యదర్శి జి.భాస్కర రాజు, కోశాధికారి వి.లక్ష్మీ, ఉపాధ్యక్షులు ఎస్.మధుసూదన్, జూనియర్ సెక్రటరీ డివిఎల్.కామేశ్వరీ, డి.రాములు, ఈసి సభ్యులు ఎం.హేమలత, టి.శ్రీదేవి, జి.అశోక్‌కుమార్, డిసి సభ్యులు గణేష్, మహిళా సబ్ కమిటీ సభ్యులు ఎ.అరుణ, వంశీధర్‌రెడ్డి, శంకర్ తదితరులున్నారు.

# ఉద్యమ కారులు, నిరుద్యోగులను మోసగిస్తున్న కాంగ్రెస్ సర్కార్ : ఉప్పు క్రిష్ణ

*చౌటుప్పల్, జూలై 28 ప్రభాతవార్త*



కతెలంగాణ ఉద్యమ కారులు, నిరుద్యోగులను సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిండా ముంచుతుందని తెలంగాణ ఉద్యమ కారుడు, బిఆర్‌ఎస్‌వై రాష్ట్ర నాయులు ఉప్పు కృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో ఆవేధన వ్యక్తం చేశారు. మేధావి వర్గాన్ని తప్పుదారి పట్టించి జాబ్ కేలండర్‌ను తయారు చేసి ఆ ప్రకారం ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నేడు నిరుద్యోగులను విస్మరించారన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్‌లో నిరుద్యోగుల భృతి విషయంలో ఉద్యోగాల భర్తీ విషయాల్లో సరైన ప్రాధాన్యత లేకపోవడం ప్రభుత్వ తీరుకు నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో అసువులు బాసిన అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, నెలకు రూ.25 వేల పెన్షన్, ఇంటి స్థాలాన్ని అందిస్తామని చెప్పి నేడు బడ్జెట్‌లో వారి ప్రస్తావన లేకపోయిందన్నారు. ఇలా తెలంగాన ఉద్యమ కారులను, నిరుద్యోగులను మోసగించేందుకు ప్రభుత్వం అమలుకు నోచుకోని హామీలను గుర్పించిదే తప్పా మరోటి లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక జాబ్ కేలండర్‌ను ప్రకటించాలన్నారు.

# జవాన్ మహేష్ చిత్రపటానికి నివాళులర్పించిన బుసిరెడ్డి పాండురంగారెడ్డి

**– కుటుంబ సభ్యులకు 50వేల సహాయం అందజేత**



**హాలియా, ప్రభాతవార్త జూలై 28:** అస్సాం రాష్ట్రంలో అనారోగ్యంతో మృతి చెందిన జవాన్ ఈరేటి మహేష్ చిత్రపటానికి బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అదివారం మదారిగూడెం గ్రామంలో ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా బుసిరెడ్డి పాండురంగారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు 50వేల రూపాయల అర్ధిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండల మాజీ వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, అనుముల మండల ఎంపీపీ సుమతి పురుషోత్తం యాదవ్, జనార్ధన్‌రెడ్డి, నడ్డి లింగయ్యయాదవ్, శ్రీను, బెడుదూరి వెంకట్‌రెడ్డి, రిక్కల రామకృష్ణారెడ్డి, అవుల జనార్ధన్, కొత్త వెంకన్న, రిక్కల అచ్చిరెడ్డి, కర్ణ హరి, రావుల రామాంజి, ఈరేటి నరేష్, రమేష్, గణేష్, విష్ణు, కుందారపు రాకేష్, రమేష్, వినయ్, రామకృష్ణ, తుళ్ల రాజు, శోభన్, అవుల చంద్రశేఖర్, షేక్ జహీర్, షరీఫ్, మక్బుల్, ఇస్త్రం లింగస్వామి, గజ్జల శివానందరెడ్డి, నితిన్, రామకృష్ణారెడ్డి,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్‌లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*చౌటుప్పల్, జూలై 28 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1993–94 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ధర్మోజిగూడెంలోని జయ గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమ్మేళనంలో గత 30 ఏళ్ల నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ పూర్వ ఉపాధ్యాయులైన పాండురంగ విఠల్, అంజయ్య, ప్రజాద్‌రావు, రంగారావు, ధన్యంజయలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దండ అరుణ్‌కుమార్, బోనకుర్తి కిషోర్, బడుగు జయప్రకాష్, గోశిక కరుణాకర్, ఊడుగు మల్లేశంగౌడ్, బాలక్రిష్ణ, బొబ్బిళ్ల కాలేశ్వర్, ఊడుగు సత్యం, డాకోజు కవిత, గంజి సుమతి, వేముల యమున, అనురాధ, పోలోజు జ్యోతి, పాలకూర్ల గీత, పోలోజు శ్రీనివాసచారి, పోలోజు బ్రహ్మాచారి, గుమ్మడి రాజశేఖర్‌రెడ్డి, గంజి శ్రీహరి, కాంశెట్టి వెంకటేశం, వక్కాల వెంకటేశం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# డా॥బిఆర్.అంబేద్కర్ సంఘం చౌటుప్పల్ అధ్యక్షునిగా పేరెపల్లి స్వామిగౌడ్

**చౌటుప్పల్, జూలై 28 ప్రభాతవార్త** చౌటుప్పల్ పట్టణ డా॥బిఆర్.అంబేద్కర్ సంఘం అధ్యక్షునిగా పేరెపల్లి స్వామిగౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంఘం డివిజన్ అధ్యక్షులు ఊదరి వెంకటేష్ మహాజన్ నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. తొలి సారిగా బిసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి అంబేద్కర్ సంఘం అధ్యక్షునిగా నియమించారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు బోయ రామచంద్రం, ఊదరి నర్సింహా, దొనకొండ కృష్ణ, గ్యార సుధాకర్, బద్రి గాలయ్య, బోయ లింగస్వామి, చింతల సుదర్శన్, కాటెపల్లి శేఖర్, చీమల శ్రీనివాస్, రెడపాక నర్సింహా తదితరులున్నారు.



# ఘనంగా కొత్త చెరువు పెద్దమ్మ తల్లి ఉత్సవాలు

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 28 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలోని కొత్త చెరువు పెద్దమ్మతల్లి పండుగ ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమీపంలోని రైతులు పెద్దమ్మ తల్లికి నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఉత్సవాల్లో భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.




# నిరుద్యోగ హామీలు నెరవేర్చాలి




*మునగాల, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యార్థులకు నిరుద్యోగులకు న్యాయం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో విద్యార్థులను, యువకులను అన్యాయానికి గురి చేస్తుందని ప్రగతిశీల యువజన సంఘం పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్గొండ నాగయ్య, ప్రధాన కార్యదర్శి ధరావత్ రవి, పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు భరత్ అన్నారు. మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ .. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో విద్యా రంగానికి 7.3 శాతం మాత్రమే నిధులు కేటాయించి చేతులు దులుపుకొందని అన్నారు. ఎన్నికల సమయంలో అనేక వాగ్దానాలు ఇచ్చి విద్యార్థులకు నిరుద్యోగు లకు బడ్జెట్‌లో కనీస ప్రాధాన్యత కూడా ఇవ్వలేదని అన్నారు. కపిల్ సిబాల్ నివేదిక ప్రకారం 30 శాతం నిధులు కేటాయిస్తేనే విద్యారంగానికి న్యాయం జరుగుతుందని చెప్పినప్పటికి కనీసం ప్రాధాన్యత కూడా ఇవ్వకుండా ఏడు శాతానికి దిగజారి బడ్జెట్ ఇవ్వడం ఎంత వరకు న్యాయమని అన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలో భాగంగా ఉద్యోగ క్యాలెండర్ గురించి కనీసం మాట్లాడే పరిస్థితి కూడా లేదని వారన్నారు. వెంటనే నిరుద్యోగులకు ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేసి, ఖాళీగా ఉన్న అన్ని రకాల ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని, విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, లేనిపక్షంలో 31న ఛలో అసెంబ్లీ కార్యక్రమం పీహెచ్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో నిర్వహించి తీరుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పీవైఎల్ జిల్లా కోశాధికారి బండి రవి, జిల్లా నాయకులు పొన్నం బ్రహ్మం పాల్గొన్నారు.

## సాగర్ ఎడమ కాలువకు సాగునీటిని విడుదల చేయాలి

*కోదాడ, ప్రభాతవార్త :*



నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు రైతులకు సాగునీటిని విడుదల చేయాలని రైతు సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లు ప్రసాద్ సీపీఐ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావులు డిమాండ్ చేశారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని తమ్మరలో తక్షణమే రైతులకు సాగునీటిని విడుదల చేస్తే నారుమల్లు పోసుకుని పంటలు పండించేందుకు వీలుంటుందని అన్నారు. అదేవిధంగా ఎటువంటి ఆంక్షలు లేకుండా, రేషన్‌కార్డుతో సంబంధం లేకుండా అర్హులైన రైతులందరికి రుణమాఫీ చేయాలన్నారు. రైతు భరోసా నిదుల కోసం గ్రామాలలో రైతులందరూ పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం వెంటనే రైతు భరోసా నిదులను విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో మాతంగి ప్రసాద్, బత్తినేని శ్రీను, కమతం కుటుంబరావు, మాతంగి రమేష్, కొండ కోటేశ్వరరావు, అల్వాల గురవయ్య, రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ బడ్జెట్ సంతృప్తికరం


*నడిగూడెం,జూలై28, ప్రభాతవార్త :*



2025 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో మైనార్టీల సంక్షేమ శాఖకు ప్రకటించిన బడ్జెట్ సంతృప్తికరమని కోదాడ నియోజకవర్గ ఏఐయూడబ్ల్యూసీ చైర్మన్ ఎస్కే గులామ్‌మహ్మద్ అన్నారు. మైనార్టీల అభివృద్ధికి రూ.3003 కోట్ల కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో కేవలం రూ.2195కోట్ల మాత్రమే మైనార్టీలకు కేటాయించారని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్‌ను పెంచడం ఆనందదాయకమని అన్నారు. రంజాన్ వేడుకలకు 33 కోట్లు షాదీముబారక్ అభివృద్ధికి రూ.50కోట్లు, హజ్ యాత్రకు సబ్సిడీ రూపేణా 4.43 కోట్లు, మైనార్టీ గురుకుల పాఠశాలలకు 698కోట్లు కేటాయించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. మైనార్టీ అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సైకు ఘనసన్మానం

*మునగాల, ప్రభాతవార్త :*



మండల కేంద్రంలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై భూమగళ్ల ప్రవీన్‌కుమార్‌కు మాదిగ ఉద్యోగుల సమైఖ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు ఘన సన్మానం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం మాదిగ ఉద్యోగ సమైఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి డా.కత్తి వెంకటేశ్వర్లు, ఇంచార్జ్ ఏపూరి రాజులు మాట్లాడుతూ .. ప్రజారక్షణతో పాటు ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ మండలంలో శాంతి భద్రతలను కాపాడుతూ, ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి అంజయ్య, పాతకోట్ల నాగరాజు, లంజపల్లి శ్రీనివాస్, గుడపాటి కనకయ్య, పచ్చిగొల్ల శ్రీకాంత్, మాజీ సర్పంచ్ సిర్ర శ్రీనివాస్ పాల్గొన్నారు.

## డాక్టర్ జిడి అభిమానుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా గెల్లా

*నేలకొండపల్లి, జూలై 28 ప్రభాతవార్త:*



డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా నేలకొండపల్లి గ్రామంకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు గెల్లా జగన్‌మోహన్‌రావును ఎన్నుకున్నట్లు ఆసంఘం ప్రతినిధులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా గెల్లా జగన్‌మోహన్‌రావు ఎన్నిక కావడం పట్ల పలువురు ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

*నేలకొండపల్లి, జూలై 28 ప్రభాతవార్త:*



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు బిజేపి శ్రేణులు సిద్ధం కావాలని నేలకొండపల్లి మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ పిలుపు నిచ్చారు. ఆదివారం కొత్తకొత్తూరు గ్రామం నందు జరిగిన బిజేపి పార్టీ కార్యకర్తల సమావేశంలో పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం బిజేపి శ్రేణులు పని చేయాలని ఆయన చెప్పారు. ప్రజల అభిమానం పొందే విధంగా బిజేపి శ్రేణులు కృషి చేయాలని ఆయన చెప్పారు. గ్రామాలలో బిజేపి పార్టీని బలోపేతం చేసే విధంగా పార్టీ శ్రేణులు కష్టపడి పని చేయాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో కొత్తకొత్తూరు గ్రామ బిజేపిశాఖ అధ్యక్షుడు తోగాటి నాగాచారి, నాయకులు మూడు రమేష్, జడ కోటేశ్వరరావు, కందరబోయిన గోపి, గొనుగుంట్ల వీరయ్య, పిట్టల సూరిబాబు, పోనుకోటి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వీరబాబును సన్మానించిన మంత్రి పొంగులేటి

*నేలకొండపల్లి, జూలై 28 ప్రభాతవార్త:*

ఆర్‌కే కళా,సంస్కృతిక ఫౌండేషన్ వారు గురుపూజోత్సవం సందర్భంగా అనాసాగరం గ్రామంకు చెందిన కవి, రచయిన చిలకబత్తిన వీరబాబుకు మహాత్మాగాంధీ సేవా అవార్డు పురస్కారాన్ని అందచేసారు. మహాత్మాగాంధీ సేవా అవార్డు పురస్కారాన్ని పొందిన కవి, రచయిత చిలకబత్తిన వీరబాబును ఆదివారం కూసుమంచి నందు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శాలువా కప్పి అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు వెన్నపూసల సీతారాములు, వేగినాటి లక్ష్మీనర్సయ్య, మామిడి వెంకన్న, వడ్డే జగన్, రామచంద్రాపురం గ్రామ మాజీ సర్పంచ్ కే.మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పలకలుపంపిణీ

*నడిగూడెం,జూలై28, ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఆదివారం మాజీ వార్డు సభ్యుడు వల్లెపు శ్రీనివాస్ 55 మంది విద్యార్థులకు ఉచితంగా నోట్‌పుస్తకాలు, పలకలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరు కోవాలన్నారు. నోట్‌పుస్తకాలు, పలకలను సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద వెంకన్న, తిరుమలేష్, చిన్న వెంకన్న, రాము, నాగరాజు, ఎల్లయ్య, మురళి, రాజశేఖర్, శ్రీకాంత్, ములు గూరు గోపి, విజయ్, నవీన్‌కుమార్, మోషె, తదితరులు పాల్గొన్నారు.

## సర్టిఫికేట్లను అందజేయాలి

*నడిగూడెం,జూలై28, ప్రభాతవార్త :*

మండలంలోని రత్నవరం గ్రామంలో లేబర్‌కార్డు కలిగిన 21 మంది భవన నిర్మాణ రంగ కార్మికులు న్యాక్ సంస్థ ఆధ్వర్యంలో గత ఆగష్టులో 15 రోజుల పాటు శిక్షణ పొందారు. తాపీ మేస్త్రీ పనులకు గాను శిక్షణ ఇచ్చారు. సంవత్సరం కావస్తున్నా నేటికి శిక్షణ పొందిన భవన నిర్మాణ కార్మికులకు సర్టిఫికేట్లను, స్కాలర్ షిప్‌లను మంజూరు చేయలేదు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సర్టిఫికేట్లు, స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయాలని, శిక్షణ పొందిన కార్మికులు కోరుతున్నారు.

# జర్నలిస్టుల సమస్యలను ప్రస్తావించిన కూనంనేనికి కృతజ్ఞతలు

### ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బూరుగు వెంకటేష్

*రామన్నపేట, జూలై28 ప్రభాతవార్త*



గ్రామీణ ప్రాంతాల్లో జర్నలిస్టుగా పనిచేస్తున్న ప్రతీ ఒక్క జర్నలిస్టు జీవితం నిజంగా ధుర్భరమైనవని అసెంబ్లీలో కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు ప్రస్తావించిన ప్రతీ అక్షరం అక్షరసత్యాలని మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బూరుగు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి శివరాత్రి రమేష్‌లు తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు లేక దశాబ్దాల తరబడి పలు దినపత్రికలలో పనిచేస్తున్నా వారి జీవితాలు ఎదుగూబొదుగూ లేకుండా ఉన్నాయని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదుకుంటామని గత ప్రభుత్వాలు ఎన్నో హామీలనిచ్చి ఆర్భాటమైన ప్రచారాలు చేసుకొని జర్నలిస్టులను నిర్లక్ష్యం చేసాయని, వారికి నివాసం ఉండటానికి సరైన ఇండ్లు లేక, ఎలాంటి వసతులు లేని అద్దె ఇండ్లలో జీవనాన్ని సాగిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఏదైనా అనారోగ్య సమస్యలు తలెత్తితే వారి పరిస్తితి అగమ్యగోచరమేనని, వారి కుటుంబాలు రోడ్డుమీద పడాల్సిందే నన్నారు. ఇప్పటికైనా నూతనంగా అదికారంలోకి వచ్చిన కాంగ్రేస్ ప్రభుత్వం విలేకరుల పట్ల సాను భూతిగా వ్యవహరించి వారికి ప్రత్యేక సంక్షేమ పథకాలను తీసుకురావాలని కోరారు. విలేకరుల జీవన స్థితి గతులను, వారు ఎదుర్కొంటున్న సాదక బాదకాలను అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే కూనమనేనికి వారు ప్రత్యేక కృతజతలు తెలిపారు. వారి వెంట కనుతాల శశిధర్‌రెడ్డి, అప్పం.చెన్నకేశ్వర్, ఎం.డి గౌస్, కుకుడాల మహేంధర్‌రెడ్డి, ఎం.డి తఖీయుద్దీన్, జినుకల శ్రీనివాస్, లవణం ఉపెందర్, తెల్సూరి మల్లేశం, ముత్యాల రమేష్, బత్తుల గణేష్ పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

*చిట్యాల, జులై 28, ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 30న జరిపే ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిలాన కమిటి సభ్యులు జిట్టనగేష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల స్థాయి సమావేశంలో మాట్లాడుతూ వర్షాకాంలో ప్రజలు రోగాల బారినపడకుండా పనిచేసి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే కార్మికుల వేతనాలను సకాలంలో ఇప్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పియఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కనీస వేతనం ఇరువై ఆరువేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జరిపే ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో కార్మికులు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో మంకాల బాలమ్మ, సిరిపంగ యాదయ్య, నందిపాటి గణేష్, యాదమ్మ, లక్ష్మి, నర్సింహ, లక్ష్మయ్య, రాములు, లింగస్వామి, సరిత, పార్వతమ్మ, మంగమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి : ఆదిమల్ల సుధీర్

*కేతేపల్లి, జులై 28, ప్రభాతవార్త:*



జులై 30న ఇందిరాపార్క్ హైదరాబాద్‌లో జరిగే గ్రామపంచాయతీ కార్మికుల ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ ఆదిమల్ల సుధీర్ కోరారు. గత 10 సంవత్సరాల నుండి ఎన్నో పోరాటాలు నిరసన కార్యక్రమాలు చేసిన స్పందించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా స్పందించి గ్రామపంచాయతీ కార్మికులు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించి అర్హత ఉన్న వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్‌చేశారు. రాజకీయ వేదింపులు లేకుండా చేసి అక్రమంగా తొలగించుడు నిలిపి వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు కోటయ్య, ఆశీర్వాదం, సైదులు, లింగయ్య, భద్రయ్య, జానయ్య, సైదులు, భిక్షపతి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నర్సింహ మృతదేహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి

*చిట్యాల రూరల్, జులై 28, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన దేవాలయ మాజీ చైర్మన్ బాలగోని రాజు గౌడ్ తండ్రి బాలగోని నర్సింహ గౌడ్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం ఆ పార్టీ నాయకులతో కలిసి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుమారుడిని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట నాయకులు నూతి వెంకటేష్, తెల్సూరి సైదులు, తెల్సూరు లింగయ్య, చంద్రయ్య, గంట్ల పుల్లారెడ్డి, కురు యాదయ్య, జిల్లా నర్సింహ, తోటకూరి బాలమల్లు, గుండెబోయిన నర్సింహ, జక్కల శ్రీకాంత్, గుండెబోయిన మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా కాంగ్రేస్ నాయకులు రాజిరెడ్డి పుట్టినరోజు వేడుకలు

*రామన్నపేట, జూలై28 ప్రభాతవార్త*



జిల్లా కాంగ్రేస్ నాయకులు పల్లివాడ గ్రామ మాజీ సర్పంచి, సర ంచుల ఫోరం మాజీ మండల అద్యక్షులు గంగుల వెంకట్రాజిరెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆదివారం జె.పి గార్డెన్స్‌లో పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. రాజిరెడ్డి కేకునుకట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా స్దానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని మాట్లాడారు. అనంతరం కార్యకర్తలు పార్టీ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ మండల అద్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నంధ్యాల భిక్షంరెడ్డి, నాయకులు పున్న జగన్మోహన్, జినుకల ప్రభాకర్, ఎం.డి రేహాన్, ఎం.డి జమీరుద్దీన్, రామిని రమేష్, గంగుల కృష్ణారెడ్డి, జెల్లా వెంకటేష్, ఎం.డి అక్రం, కోట సుధాకర్, మినుముల సందీప్‌కుమార్, కేశవదాస్ ఉదయ్, పల్లపు రవి, గోదాసు భాస్కర్, కరీం, సాల్వేరు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### బీసీ కులగణన తరువాతనే ఎన్నికలు చేపట్టాలి

*వెంకటాపూర్, జూలై 28, ప్రభాతవార్త :*

బీసీ కుల గణన చేపట్టిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుపాలని అడవి రంగాపూర్ తాజా మాజీ సర్పంచ్ మేకల మహేందర్ అన్నారు. సర్పంచుల పెండింగ్‌ల బిల్లులు ఇంత వరకు చెల్లించలేదని, సర్పంచుల ఎర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం త్వరగా బిసి కుల గణన చేపట్టి బిసి రిజర్వేషన్‌లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలనిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.




## నర్సింహ మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే నివాళి

*చిట్యాల రూరల్, జులై 28, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన తిరుమలనాథ స్వామి దేవాలయ మాజీ చైర్మన్ బాలగోని రాజుగౌడ్ తండ్రి బాలగోని నర్సింహగౌడ్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆగ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్ళి నర్సింహ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుమారుడిని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, మాజీ సర్పంచి మర్రి జలేందర్‌రెడ్డి, నాయకులు పొన్నం లక్ష్మయ్య, పాటి మాధవరెడ్డి, మారగోని శివశంకర్ గౌడ్, కొలను సతీష్ గౌడ్, బండారు లక్ష్మయ్య, కందాటి రమేష్‌రెడ్డి, ఆవుల జానయ్య, తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్‌ను వెంటనే అమలు చేయాలి

*ఏటూర్‌నాగారం, జూలై 28, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్‌ను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పర్వత రెడ్డి అన్నారు. ఆదివారం ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఎస్‌టియు ములుగు జిల్లా ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలో ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్‌పై ప్రభుత్వం చొరవ తీసుకొని ఎంఈవో, డిప్యూటి డీఈఓ, డీఈఓ ప్రమోషన్లు, మరియు జూనియర్ లెక్చరర్ల ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు మరియు బధిలీలు చే పట్టాలని, సమగ్ర శిక్ష పరిధిలోని ఉద్యోగులకు మినమం టైమ్ స్కేల్ వర్తింప జేస్తూ రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి సదయ్య, అధనపు కార్యదర్శి ఎవి. సుధా కర్, జిల్లా అధ్యక్షులు తిరుప సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధు సుధన్, ఉపాధ్యక్షుడు కృష్ణయ్య, మండల నాయకులు పాల్గొన్నారు.

## రోడ్ల పక్కన ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించిన ఇఎన్‌ఆర్ బ్లడ్ డోనర్స్

*ఏటూర్‌నాగారం, జూలై 28, ప్రభాతవార్త:*

ఏటూర్‌నాగారం నుండి చిన్న బోయినపల్లి ప్రధాన రహదారి ప్రక్కన ప్రమాదకరంగా ఉన్న చెట్లను ఏటూర్‌నాగారం బ్లడ్ డోనర్స్ ప్రత్యేక చొరవతో ఆదివారం జేసీబి సాయంతో రోడ్డుకు ఇరు ప్రక్కల ఉన్న చెట్లను తొలగించారు. ఇటీవలే చిన్న బోయినపల్లి సమీపంలో ద్విచక్రవాహనం పై వెళ్తున్న వ్యక్తిపై పెద్ద వృక్షం ఉన్నట్లుండి పడిపోవడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడంతో ఆ రహదారిపై ప్రయాణిస్తున్న ప్రయానికులు భారీ వర్షాల దృష్ట్యా ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళనుకు గురవడతో వెంటనే స్పందించిన ఏటూర్‌నాగారం బ్లడ్ డోనర్స్ ఇరు వైపులా ఉన్న చెట్లను తొలగించి శభాష్ అనిపించుకున్నారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ వాహిద్, గంపల శివ, రాజు, సర్వ అక్షిత్ కుమార్, జేసిబి దాత బ ండారు రంజిత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 27నుంచి యు.జీ., పీ.జీ. కోర్సులకు ప్రవేశం

*జనగామ టౌన్, జూలై 28 ప్రభాతవార్త :*



డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2024-25 విద్యాసంవత్సరానికి గాను పలు యు.జీ., పీజీ కోర్సులలో ఈనెల 27నుంచి ఆగస్టు 18వరకు ప్రవేశం పొందవచ్చునని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.నర్సయ్య, అభ్యాసకుల అధ్యయన కేంద్రం సమన్వయకర్త అనగాని శ్రీనివాస్ ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. యు.జీ. కోర్సులలో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు జనగామ జిల్లాకేంద్రంలో గల అభ్యాసకుల విద్యాకేంద్రమైన ఏబీవీ ప్రభుత్వ కళాశాలలో సంప్రదించాలన్నారు. లేదా ఆన్‌లైనన ద్వారా ప్రవేశం పొందాలనుకునేవారు వెబ్‌సైట్ ద్వారా ప్రవేశం పొందవచ్చునని తెలిపారు. యుజీ కోర్సులలో బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులలో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మాధ్యమాలలో ఏవేని మూడు సబ్జెక్టులను ఎంపికచేసుకోవచ్చునని, ఇంటర్/డిప్లమా/ ఓపెన్ ఇంటర్/ ఐటీఐ ఒకేషనల్ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు మాత్రమే ప్రవేశం పొందడానికి అర్హులని తెలిపారు. అలాగే యు.జీ ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు ఈనెల 18వరకు ట్యూషన్ ఫీజును తప్పనిసరిగా చెల్లించాలని, మరిన్ని వివరాలకు ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గల అధ్యయన కేంద్రాన్ని నేరుగా గానీ లేదా 7382929687నంబర్‌ను గానీ సంప్రదించగలరని తెలియచేశారు.

## కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా కుమార్‌గౌడ్

*రఘునాథపల్లి, జూలై 28 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండలకేంద్రంలోని జడ్పీహైస్కూల్‌లో ఆదివారం కబడ్డీ అసోసియేషన్ మండల కమిటీ సభ్యులంతా కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కబడ్డీ అసోసియేషన్ జిల్లాలోని అన్ని మండలాల కమిటీ సభ్యులంతా కలిసి కబడ్డీ అసోసియేషన్ జిల్లా కమిటీ చైర్మన్‌గా పోగుల సారంగపాణిని ఎన్నుకోగా కబడ్డీ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షుడిగా రఘునాథపల్లి గ్రామానికి చెందిన ఎర్రోళ్లకుమార్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులుగా పి.మల్లారెడ్డి, యు.రాజ్‌కుమార్, కె.మోహన్‌రావు, ఎన్.రాజన్న యాదవ్, పి.ఆంజనేయులు, కబడ్డీ అసోసియేషన్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తోటకూరి గట్టయ్య యాదవ్, జాయింట్ సెక్రటరీగా డాక్టర్ టి.వెంకటేశ్వర్లు యాదవ్, ఎ.కుమార్, పి.మౌనిక, ఎం.సందీప్, ఓ.సురేష్‌లను ఎన్నుకోగా కబడ్డీ అసోసియేషన్ జిల్లా కోశాధికారిగా ఈ.ఉప్పలయ్య, ఎగ్జిక్యూటీవ్ మెంబర్లుగా కె.శ్రీకాంత్‌గౌడ్, బి.శ్రీకాంత్, ఎండి.అస్లాంపాషా, ఎం.చందు, టి.మహేష్, ఎన్.సురేందర్, టి.రమేష్‌గౌడ్‌లను ఎన్నుకున్నారు.

## జక్కినర్సయ్యను పరామర్శించిన మాజీమంత్రి దయాకర్‌రావు

*దేవరుప్పుల, జూలై 28 ప్రభాతవార్త :*

దేవరుప్పుల మండలం గొల్లపల్లి గ్రామానికిచెందిన సీనియర్ బీఆర్ఎస్ కార్యకర్త జక్కినర్సయ్య అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్సతీసుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మాజీమంత్రి ఎర్రబెల్లి దయాక్‌రావు నర్సయ్యను కలిసి పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన ఆరోగ్యపరిస్థితులను అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈకార్యక్రమంలో మండల బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి చింతరవి, బీఆర్ఎస్‌నాయకులు ఏల సోమసుందర్, కారుపోతుల భిక్షపతి, గ్రామశాఖ అధ్యక్షుడు తీగల సత్యనారాయణ, తీగల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభతో ఇన్నోవేటర్స్‌గా రాణించాలి

### -ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

*జనగామ టౌన్, జూలై 28 ప్రభాతవార్త :*



ప్రతిభతోనే ఇన్నోవేటర్స్‌గా రాణించాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. జనగామ జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇన్నోవేటర్ కోఆర్డినేటర్ కళ్యాణి ఆధ్వర్యంలో ఆదివారం ఇన్నోవేటర్ ప్రచార పోస్టర్‌ను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఇన్నోవేటర్ కోఆర్డినేటర్ జిల్లాలో చేపడుతున్న ప్రచార కలాపాలను అడిగి తెలుసుకున్నారు. చదువుతో ఎటువంటి సంబంధం లేకుండా తెలివితేటలు ప్రాతిపదికగా సృజనాత్మకతతో కొత్త అంశాలను వెలుగులోకి తెచ్చేందుకు ఇన్నోవేటర్ ఆవిష్కృతులుగా పేరొందాలని, జిల్లా కీర్తిని ఇనుమడింప చేయాలని ఎమ్మెల్యే ఈసందర్భంగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల కార్యవర్గ సమావేశం

*పాలకుర్తి, జూలై 28 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర, జిల్లా పార్టీ పిలుపు మేరకు ఆదివారం మండల అధ్యక్షులు దుంపల సంపత్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్‌రెడ్డి, కర్ర శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అంతర్గత విషయాలపై, పార్లమెంట్ ఎలక్షన్‌లో మండలంలో గ్రామాలలో వచ్చిన ఓట్ల శాతంపై విశ్లేషణ చేయడం, పార్టీ ముందున్న స్థానిక ఎలక్షన్‌లో గెలుపుపై సమీక్ష, కాంగ్రెస్ వైఫలానయలపై గ్రామాలలో అనుసరించే విధివిధానాలపై చర్చించారు. సమావేశంలో కిసాన్‌సెల్ నియోజకవర్గ కన్వీనర్ మంచినీళ్ల ఉపేందర్‌రెడ్డి, జిల్లా బీజెవైఎం కార్యదర్శి రాణాప్రతాప్, ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజ్, ఉపాధ్యక్షులు బోనగిరి శ్రీను, కమ్మగాని నాగేష్, ఈర్ల రాజు, కాసోజు సమ్మయ్యచారి, ప్రధాన కార్యదర్శులు ఘన రాజు, పిట్టల సైదులు, గుగ్గిలో ముఖద్దం, గుగ్గిల సురేష్, బీజెవైఎం మండల అధ్యక్షుడు అమరేందర్, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు మామిళ్ల వెంకన్న, ధరావత్‌రాజునాయక్, నాయకులు బత్తుజు శ్రవణ్, కనకరాజు, రామ్, సోషల్‌మీడియా కన్వీనర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్ఐ సృజన్

*దేవరుప్పుల, జూలై 28 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలకేంద్రంలో వివిధ గ్రామాలలో ఉన్న రౌడీషీటర్లను ఎస్ఐ సృజన్ కుమార్ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌కు రౌడీషీటర్లను పిలిపించి మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన కఠినచర్యలు తప్పవని ఈసందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సదానందం, కానిస్టేబుళ్లు శ్యామ్, యాకూబ్, యాకేష్, అశోక్, భాస్కర్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*చిల్పూర్, జూలై 28 ప్రభాతవార్త :*



చిల్పూరు మండలం శ్రీపతిపల్లి గ్రామంలోని జడ్పీహైస్కూల్‌లో 2010-11బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా పద్నాలుగు సంవత్సరాల తరువాత కలుసుకున్న మిత్రులు అందరూ ఒక్కచోట చేరి ఒకరినొకరు వారి తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం వారికి విద్యాబుద్దులునేర్పించిన గురువులకు మర్యాదపూర్వకంగా సన్మానం చేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అరుణాదేవి, లక్ష్మీనారాయణ, కళ్యాణి, ప్రతాప్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, కొమురయ్య, టీచర్లు, విద్యార్థులు పిట్టల రాకేష్, తుపాకుల ప్రశాంత్, నాగరాజ్, ప్రవీణ్; రాజశేఖర్, రాకేష్, మంగ, రమ్య, లావణ్య, అశ్విని, లత, కల్పన తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## సైదులు కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి ఎర్రబెల్లి

*పాలకుర్తి, జూలై 28 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలం మంచుప్పుల గ్రామానికిచెందిన సీనియర్ బీఆర్ఎస్ కార్యకర్త గుడుగుండ్ల ఉపేందర్ తమ్ముడు సైదులు ఇటీవల మరణించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారి ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, మండల పార్టీ నాయకులు, గ్రామశాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను కలిసిన సందీప్‌కుమార్

*బచ్చన్నపేట, జూలై 28 ప్రభాతవార్త :*



ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను బచ్చన్నపేట యూత్ కాంగ్రెస్ నాయకులు మచ్చ సందీప్ కుమార్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలి సారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ త్రిఫ్ట్ ఫండ్ పథకం, చేనేత భీమా పథకానికి సంబంధించిన వివరాలు, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న టువంటి సమస్యలను శాసనమండలి సమావేశాలలో ప్రస్తావించాలని, త్రిఫ్ట్‌ఫండ్ పథకం ద్వారా చేనేత కార్మికులను ఆదుకోవాలని తీన్మార్ మల్లన్నను కోరుతూ ఈ పథకాన్ని కొనసాగించాలని తెలిపారు. అదేవిధంగా నేతన్న భీమా పథకానికి సంబంధించిన వయోపరిమితిని 70సంవత్సరాల పైబడి ఎవరైతే మరణించిన వారికి భీమా వర్తింపచేయాలని కోరినట్లు తెలిపారు. కళ్యాణలక్ష్మీ పథకంలో భాగంగా నేతన్నలు తయారు చేసినట్లు పట్టుచీరలను కూడా ఇచ్చి నేతన్నలను ప్రోత్సహించి మండలి సమావేశాలలో ప్రస్తావించాలని కోరినట్లు తెలియచేశారు.

# అందని ద్రాక్షలా గృహజ్యోతి

## పథకం వర్తించక గృహిణిల ఇబ్బందులు

చిన్నగూడూరు,జూలై27,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి 6గ్యారెంటిలను ఎన్నికల హామిల్లో చేర్చి అధికారంలోకి వచ్చింది. ప్రజా పాలనలో భాగంగా గృహజ్యోతి పథకం నిరుపేద కుటుంబాలకు 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం గృహజ్యోతి పథకం జీరో కరెంటు బిల్లు.అనేకమంది ఈ పథకానికి ధరఖాస్తు చేసుకోగా కొంతమందికి ఈ పథకం ప్రతిఫలాలు అందగా మరికొంతమందికి అమలుకాకపోవడంతో వారు తీవ్ర నిరాశలో ఉన్నారు. చిన్నగూడూరు మండలంలో 30నుండి 40శాతం గృహజ్యోతి పథకం అమలుకు అడ్డంకులు ఏర్పడ్డాయి. దీంతో వారు అనేకసార్లు కార్యాలయం చుట్టూ తిరిగినా ఫలితం లేదని పలువురు ఆరోపి స్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారెంటిల్లో భాగమైన గృహజ్యోతి పథకం అమలుపై అడ్డంకులను తొలగించి అందరికి అందుబాటులో ఉండే విధంగా సమ్యలు పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.



**పుణ్యపుర్తి వెంకటమ్మ గృహిణి**

మండలకేంద్రానికి చెందిన వెంకటమ్మ తనకు గృహజ్యోతి పథకం వర్తించలేదని తెలిపారు. పేదల కోసం ఏర్పాటు చేసిన ఈ పథకం పేదలకు అందడంలేదని ఆరోపించారు. జిరో బిల్లు అమలుకై ఎంపిడివో కార్యాలయం చుట్టూ తిరిగినా ఫలితం లేదని ఇప్పటి వరకు రూ.1030కరెంట్ బిల్లు కట్టడం జరిగిందని తెలిపారు.



**గాడిపెల్లి కృష్ణవేణి గృహిణి:**

ప్రభుత్వం అందించిన ధరఖాస్తును సక్రమంగా నింపినా అధికారులు ఆన్‌లైన్‌లో తప్పులు కొట్టడం వలన తమకు గృహజ్యోతి పథకం వర్తించట్లేదని తెలి పారు. సంబందిత అధికారులకు పలుమార్లు చెప్పినా ఎవరు పట్టించుకోవడం లేదని తెలిపారు.

**మండల విద్యుత్ అధికారి నవ్య వివరణ**

చిన్నగూడూరు ఏఈ నవ్యను వివరణ కోరగా సర్వీస్ నెంబరు తప్పుగా రాసిన వారి వివరాలను సరిచేయడం జరుగుతుందని, స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి వెళ్లి సంప్రదించాలని తెలిపారు. ప్రజాపాలన ధరఖాస్తులో తప్పులు రాస్తే మా దగ్గర సరిదిద్దే అవకాశం లేదని మళ్లీ సెప్టెంబర్, అక్టోబర్ మాసంలో ప్రజా పరిపాలన కార్యక్రమం ఉంటుందని ఆ సమయంలో మళ్లీ ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

-మండల అభివృద్ధి అధికారి రామారావు వివరణ:

గృహజ్యోతి పథకం అమలులో భాగంగా ఎవరైతే విద్యుత్ సర్వీస్ నెంబరు తప్పుగా రాసారో వారివి మాత్రమే సరిదిద్దుతున్నామన్నారు. మాకు ఎలాంటి ఎడిట్ ఆప్షన్ రాలేదని సమాచారం వస్తే మండల ప్రజలకు తెలియజేస్తామని తెలిపారు.

# పేదల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం

## -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

పరకాల, జూలై 28, ప్రభాతవార్త

పేదల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. పరకాల పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణం, నడికూడ, పరకాల, మండలాల పరిధిలోని 71 మంఇకి రూ.18లక్షల 62వేల సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరుపున బాధ్యతగా ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం రోగులకు కనీసం సిఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో సంక్షేమ పథకాలు సక్రమంగా అందక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఎద్దేవా చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిర్విరామంగా కొనసాగుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారన్నారు. రైతులకు రుణమాఫీ చేసి రైతుల నేస్తం అని నిరూపించిన కాంగ్రెస్ పార్టీ, బడ్జెట్లో వ్యవసాయ రంగానికి దాదాపు 28 శాతం నిధులు కేటాయింపులు చేసి రైతుల పక్షపాతి అని మరోసారి నిరూపించుకుందన్నారు.



కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 26831 కోట్ల రూపాయలు కేటాయిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బడ్జెట్లో ఏకంగా 71684 కోట్ల రూపాయలు కేటాయించినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలోని అప్పులను తీర్చడంతో పాటు సంక్షేమాన్ని కూడా మరవకుండా ముందుకు వెళ్ళటం సవాలుతో కూడుకున్న పని కానీ రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం స్థాపనే లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# దళితుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

పరకాల, జూలై 28, ప్రభాతవార్త

దళితుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని దళజత వర్గాలు ఆత్మగౌరవంతో బతకాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్ష్యమని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, పట్టణ ఎస్సీ సెల్ అద్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి తెలిపారు. ఎస్సీల సంక్షేమానికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణి చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్, చంద్రమౌళి మాట్లాడుతూ స్వరాష్ట్ర స్వపరిపాలన, నీళ్లు, నిధులు, నియమకాల కొరకు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో పదేళ్లలో ఎస్సీలకు గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ఎస్సీ సామాజిక వర్గానికి తొలసారిగా బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఎస్సీల సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చి, ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి ప్రత్యేక నిధులు 2024-2025 సంవత్సరానికి రూ.51,982 కోట్లు కేటాయింపు జరిగాయన్నారు. ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ సంక్షేమానికి ప్రత్యేక నిధులు మంజూరి చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతమ్‌లకు దళిత సంఘాల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు ఈర్ల చిన్ని, పట్టణ ఎస్సీ సెల్ నాయకులు, ఏకు రవికుమార్, సోషల్ మీడియా రెండో వార్డు ఇంచార్జి బొచ్చు జెమిని, కాంగ్రెస్ నాయకులు బొచ్చు రవి, గొట్టె రమేష్, మడికొండ చంగల్‌రాఉవ, ఏకు సుధీర్‌బాబు, సూదమల్ల కిషోర్‌కుమార్, నల్లి రవి, గోవింద శ్రీనివాస్, గోవింద జితేందర్, ఒంటేరు కుమార్, తుప్పటి రత్నం, నిఖిల్, తేజ, మడికొండ సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో పోలీసుల విస్తృత తనిఖీలు....

కాటారం, జూలై 28, ప్రభాతవార్త



ఆగస్టు 3 వరకు సరిహద్దు ప్రాంతాలైన కాటారం సబ్ డివిజన్ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎక్కడి వాహనాలను అక్కడే నిలిపివేసి క్షుణ్ణంగా తనిఖీలు చేపడుతున్నారు. అందులో భాగంగానే కాటారం మండల కేంద్రంలో కాటారం ఎస్సై మ్యాక అభినవ్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలను చేపట్టారు. వాహన పత్రాలను సరిచూస్తూ అనుమానితులను ప్రశ్నించి వదిలేశారు. అసాంఘిక కార్యక్రమాలు తావు లేకుండా పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ తనిఖీల్లో సివిల్ పోలీసులు, సిఆర్పిఎఫ్ జవాన్‌లు పాల్గొన్నారు.

## అంధున్ని ఆదుకున్న పోలీసులు

### ఇల్లులేని అంధునికి ఇల్లు నిర్మించిన ఎస్సై

### గృహ ప్రవేశంలో పాల్గొన్న ఎస్పి

నర్సింహులపేట,జూలై 29, ప్రభాతవార్త



ఉద్యోగ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ,మానవ సేవయే మాదవసేవను పాటిస్తున్న స్థానిక ఎస్సై వెనుకబడిన వర్గాలకు ఆదుకొవడమే లక్ష్యంగా మండలంలోని పెద్దనాగారం గ్రామంలో మందుల నాగన్నకు చిన్నప్పుడే రెండుకండ్లు పోగా, వృద్దురాలైన తల్లితో గ్రామంలో నివసిస్తున్నాడు. కానీ కుటుంబ పోషనకోసం ఖమ్మం తదితర భస్టాండ్ సెంటర్లలో అడుకుంటూ జీవనకొన సాగిస్తున్న నాగన్న శిథిలావస్దకు చేరకుని ఓ వైపు కూలుతున్న చిన్నపాటి ఇల్లు ఇటీవల కురిసిన వర్షాలకు ఇంట్లో నీరు నిలిచి కూలే స్దితిలో ఉండటంతో చలించిన ఎస్సై ఉన్నతాధికారుల సూచనలు,దాతల సహకారంతో అందునికోసం ఇల్లు నిర్మించారు.ఆదివారం జిల్లా ఎస్పీ సుధీర్ రంగనాద్ కేకన్ అఇంటి గృహ ప్రవేశాన్ని కుటుంబ సభ్యులతో కలిసి చేయించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ....ఇంటి నిర్మాణానికి కృషి చేసిన ఎస్సై సతీష్‌ను అభినందించారు.జిల్లాలో గంజాయి,గుడుంబాను అరికట్టి గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరు సహాకరించాలన్నారు.రోడ్డు ప్రమాధాలు నివారించేందుకు రోడ్డు సెఫ్టీ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.యువత ఉజ్వల భవిష్యత్‌కై చదువుకోవడానికి అన్ని విదాలుగా సహాకరి స్తామన్నారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు సిఐ సంజీవ్,ఎస్సైలు సతీష్, రాజు,కాంగ్రేస్ మండల అధ్యక్షులు జినుకల రమేష్,రామకృష్ణ, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు లేక అవస్థలు

పరకాల- ప్రభాతవార్త

ప్రభుత్వాలు మారినా తమ కాలనీలో వీధి పరిస్థితి ఇంతేనని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరకాల మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు ఆకులవాడ కాలనీ విధుల్లో సీసీ రోడ్లు లేక నరకయాతన పడుతున్నామని చిన్నచినుకు విచ్చిన విధులు బురదమయంగా మారి నడవడానికి ఇబ్బందులు పడుతున్నామని, వృద్దులు ప్రమాదాలకు గురవుతున్నారని, అధికారులు పన్నులు కట్టించుకుంటున్నారే కానీ మా సమస్యలు మాత్రం పట్టించుకోవడం లేదని, రాత్రి వేళల్లో పాములు, తేళ్లు తిరుగుతున్నాయని బయటకు వెళ్లాలంటేనే భయబ్రాంతులకు గురి కావాల్సి వస్తుందని, ఎన్నికల సమయంలో నాయకులు మా ఓట్లు అడగడానికి వస్తారే తప్ప తాఉ పడుతున్న ఇబ్బందులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు, స్థానిక 12వ వార్డు కౌన్సిలర్ వెంటనే మా సమస్యలను గుర్తించి ఆ కాలనీల్లో సీసీ రోడ్లు నిర్మించాలని కోరుతున్నారు.

# పోస్టల్ సేవలను ప్రతి ఒక్కరూ అభినందించాలి

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, జూలై 28 ప్రభాతవార్త*

పోస్టల్ అధికారులు చేస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ అభినందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. అదివారం నేషనల్ యూనియన్ అఫ్‌పోస్టల్ ఎంప్లాయిస్ గ్రూప్-సి పోస్ట్‌మెన్, యం.టి.ఎస్ గ్రామీణ డాక్ సేవక్ సూర్యాపేట డివిజన్ 27వ ద్వైవార్షిక సమావేశాన్ని మిర్యాలగూడపట్టణంలోని స్థాయినాథ్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిధిగా హాజరై ఎమ్మెల్యే బిఎల్ఆర్ సూర్యాపేట డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ వి.వెంకటేశ్వర్లుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించాలని కోరారు. ఎఫ్ఎన్‌పిఓ(అల్ ఇండియా) జనరల్ సెక్రటరీ వాసిరెడ్డి శివాజి మాట్లాడుతూ 2023 డిసెంబర్ నెలలో సమ్మె పేరుతో తొలగించిన 12 మంది జిడిఎస్ ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వఉద్యోగులకు 8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలని, కరోనా సమయంలో 18 నెలల డిఎ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. నూతన పెన్షన్‌విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. స్థానికంగా గ్రామీణ తపాలా



ఉద్యోగులపై టార్గెట్ పేరుతో పోస్టల్ అధికారుల వత్తిడిని నిలిపివేయాలనిడిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎన్‌యుజిడిఎస్ తెలంగాణ కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు, సెక్రటరీ ఎం.రామ్‌కుమార్, ఏపి ఎన్‌జిడిఎస్ కార్యదర్శి ఎస్.యోగేశ్వర్‌రావు, నల్లగొండ డివిజన్ సెట్రకరీ హేమ్లానాయక్, పోస్టల్ డివిజన్ నాయకులు డి.సుధాకర్, రవి, పరమేష్, మహేష్, రవి, కోటయ్య, సిరాజుద్దీన్, కిషన్‌నాయక్, ఉపేందర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు,రిటైర్డ్ ఉద్యోగి బి.రామయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గ్రూప్-సి ప్రెసిడెంట్‌గా డి.సుధాకర్, సెక్రటరీగా పరమేష్, ట్రెజర్‌గా మంజులను ఎన్నుకున్నారు.

# దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

*ప్రభాతవార్త, సూర్యాపేట :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో తెలిపిన విదంగా దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు అర్వపల్లి లింగయ్య తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసి పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. దివ్యాంగుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 29న జిల్లా కేంద్రంలోని పాత వ్యవసాయ మార్కెట్ మిర్చి యార్డులో జరుగు సూర్యాపేట జిల్లా మూడవ మహాసభకు జిల్లాలోని దివ్యాంగులందరూ పాల్గొని విజయవంతం చేయాలని చేయాలన్నారు. ఈ జిల్లా మహాసభలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు చర్చించి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసే విధంగా ఈ జిల్లా మహాసభలో తీర్మానాలు చేయడం జరుగుతుందని తెలిపారు. మన సమస్యల పరిష్కారం కోసం జరుగు ఈ మహాసభకు పెద్ద ఎత్తున దివ్యాంగులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిధులుగా రాష్ట్ర అధ్యక్షుడు కే.వెంకట్, రాఊష కార్యదర్శి అద్వయ్య పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన వెంకన్న, గౌరవ అధ్యక్షుడు శిరంశెట్టి రామారావు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల పాలిట ప్రమాదకరంగా మారిన ట్రాన్స్‌ఫార్మర్‌లు

**వాహనాలు వెళ్ళేందుకు వీలు లేకుండా ఏర్పాటు చేసిన వైనం**

**-భయం గుప్పిట్లో అవస్థలు పడుతున్న వాహన చోదకులు**

*కోదాడ, ప్రభాతవార్త :*



పట్టణంలో జనాభా పెరగడంతో పాటు ఇళ్ళ నిర్మాణాలు నూతనంగా రహదారులు ఏర్పాటు, పాత రహదారుల నవీకరణలు జరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరా కోసం ఏర్పాటు చేసే ట్రాన్స్‌ఫార్మర్‌లను విద్యుత్ శాఖ అధికారులు ఇష్టారీతిన ఏర్పాటు చేస్తుండడంతో ఆయా ప్రాంతాల ప్రజలు నిత్యం భయాందోళనలకు గురవుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ట్రాన్స్‌ఫార్మర్‌ల నిర్వహణ లోపం వల్ల ప్రజలు భయపడుతున్నారు. పట్టణంలోని ఖమ్మం రోడ్డులో గల విద్యుత్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ట్రాన్స్‌ఫార్మర్‌ల నిర్వహణ లోపంతో ప్రమాదం పొంచి ఉంది. కోదాడ ఖమ్మం ప్రధాన రహదారిపై ట్రాన్స్‌ఫార్మర్‌లను విద్యుత్ అధికారులు ప్రమాదాలు సంబవించకుండా రోడ్డుకు దూరంగా ఏర్పాటు చేయాల్సి ఉంది. అందుకోసం విద్యుత్ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేయుటకు సిమెంట్ పిల్లర్ ఏర్పాటు చేసి నెలలు గడుస్తున్నా ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చకుండా వదిలేశారు. అదే ప్రాంతంలో మరొక ట్రాన్స్‌ఫార్మర్‌ను నూతన పిల్లర్ మీదకు మార్చి ప్రధాన రహదారికు పక్కనే ఉన్నటువంటి కరెంటు స్థంబాలని మాత్రం మార్చలేదు. ఇదిలా ఉండగా ఖమ్మం క్రాస్‌రోడ్డులోని ఎమ్మెల్యే నివాసానికి వెళ్ళే రహదారి పక్కనే ఉన్న మరొక రహదారికి అడ్డుగా విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేశారు. పట్టణంలో ఉన్న రోడ్లకు మలుపుల వద్ద కనీసం మూడు నుంచి నాలుగు మీటర్ల దూరంలో విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయాల్సి ఉన్నా కనీస నిబందనలు పాటించకుండా రోడ్డుకు అడ్డుగా విద్యుత్ స్థంబాన్ని ఏర్పాటు చేయడంపై ఆ ప్రాంతానికి వెళ్లే పెద్ద వాహనాలు, మరొక రోడ్డు గుండా వెళ్ళాల్సి వస్తుంది. ఇలా పట్టణంలో మరెన్నో ట్రాన్స్‌ఫార్మర్‌లు నిర్వహణలోపంతో రక్షణ లేకుండా ప్రమాదాలకు నిలయాలుగా ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పట్టణంలో నిర్వహణ లోపంతో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లను గుర్తించి వాటి వద్ద ప్రమాదాలు సంబవించకుండా రక్షణ వలయాలను ఏర్పాటు చేసి, ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా పట్టణంలోని రోడ్ల మలుపుల వద్ద ఉన్న కరెంటు స్థంబాలను గుర్తించి వాహనదారులకు ఇబ్బంది లేకుండా మార్చాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



# మహిళ సంచిలో నుంచి పర్సు దొంగతనం

## వెంటపడి పట్టుకొని పోలీస్ స్టేషన్‌లో అప్పగించిన మహిళ

*. నేరేడుచర్ల జూలై 28 ప్రభాతవార్త*

నేరేడుచర్లలోని హుజూర్‌నగర్ రోడ్డు బస్‌స్టాప్ వద్ద మహిళ సంచిలో నుంచి పర్సును ఒక అగంతకుడు దొంగలించాడు. ఆదివారం సాయంత్రం మహిళ బస్సు ఎక్కుతుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ రవీంద్రనాయక్‌కు బాధిత మహిళ తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి...చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి చెందిన చిమట భవాని పాలకవీడు మండల కేంద్రంలోని కస్తూరి బా పాఠశాలకు ఆది వారం వెళ్లింది. భవాని కూతురు 8వ తరగతి చదువుతూ హాస్టల్‌లో ఉండటంతో అక్కడకు వెళ్లింది. తిరిగి సాయంత్రం నేరేడుచ ర్లకు చేరుకుంది. నేరేడుచర్లలో పండ్లు తీసుకొని బస్సు ఎక్కుతుండగా వెనుక నుంచి వచ్చిన నల్లగొండకు చెందిన సంపంగి రవి పర్సు దొంగలించాడు. సంచి పట్టుకున్నట్లుగా అనిపించి వెనుకకు తిరిగా చూసేసరికి పర్సు తీసుకొని వెళుతున్న దొంగను గుర్తించి వెంటనే వెంబడించింది. అతను పారిపోతు కనిపించకుండా ఉండేందుకు పక్కనే ఉన్న హోటల్‌కు వెళ్లాడు. అక్కడ అతన్ని గుర్తించి అన్నా నా పర్సు ఇవ్వు, అందులో ఆధార్ కార్డు ఉంది, నేను ఇంటికి వెళ్లాలి అని వేడుకుంది. కాని దొంగ మాత్రం నేను దొంగను కాదంటూ వాదనకు దిగాడు. అక క్కడే ఉన్న మరో వ్యక్తి అతని జేబులు గాలించినా పర్సు దొరకలేదు. దొంగ తెలివిగా టైట్ పాయింట్ వేసి ఉండటంతో పాయింట్‌లోకి వేశాడు. అది మోకాలి సమీపంలోకి చేరుకొని ఆగిపోయింది. బాధితమహిళ గుర్తించడంతో అక్కడే ఉన్న వ్యక్తి అతని పాయింట్ నుంచి పర్సు బయటకు తీశాడు. అతన్ని పట్టుకొని పరిసర ప్రాంతవాసులు వెంటనే పోలీసులకు సమా చారం అందించారు. అతన్ని పట్టుకొని స్టేషన్‌కు తీసుకు వచ్చి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్లు తెలిపార

## ఎస్ఐ రవీందర్ నాయక్ వివరణ...

హోం గార్డులు వీధి వ్యాపారులను వేధిస్తూ వసూళ్లకు పాల్పడినట్లు తన దృష్టికి రాలేదని ఈ విషయంపై విచారణ చేసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానన్నారు.

# దోమల నివారణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి

## ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

*మిర్యాలగూడ, జూలై 28 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలో దోమల నివారణకు మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య సిబ్బంది సమన్వయంతో ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని మిర్యాలగూడ ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అదేశించారు. అదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో ప్రత్యేక సమావేశం జరిపి మాట్లాడారు. విషజ్వరాలు ప్రభలుతున్న వేళ పట్టణంలో మురుగునీటి నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. సమస్యలు అధికంగా ఉన్న వార్డులో ప్రతి రోజూఫాగింగ్ చేసి శుభ్రపర్చాలన్నారు. అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం నేను నా మిర్యాలగూడలో భాగంగా ప్లాస్టిక్ కవర్ల నియంత్రణకు సహకరించాలని కోరారు. అదే విధంగా వన మహోత్సవం, 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు



# చేనేత సమస్యలు పరిష్కరించాలని చండూరులో చేనేతల మహార్యాలీ

...చౌరస్తాలో రాస్తారోకోతో నిలిచిపోయిన వాహనాల రాకపోకలు

..ప్రింటెడ్ చీరలను దహనం చేసిన కార్మికులు

<u>*చండూరు,28జూలై,ప్రభాతవార్త:*</u>

తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చండూరులో చేనేత కార్మికులు ,మాస్టర్ వీవర్లు,పద్మశాలీలు ఆదివారం చేనేత మహార్యాలీ చేపట్టారు.ముందుగా మార్కండేయ దేవాలయానికి చేరుకుని అక్కడినుండి ప్లకార్డులు,ఫ్లెక్సీలు ప్రదర్శిస్తూ డిమాండ్‌లను పరిష్కరించాలని నినాదాలు చేస్తూ చౌరస్తావరకు చేరకున్నారు.రోడ్డుపై బైఠాయించి రాస్తా రోకో చేశారు దీంతో కొద్దిసేపు కొద్ది సేపు ట్రాఫిక్‌కు అంతరాయం జరిగింది.ప్రింటెడ్ చీరలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ వాటిని దహనం చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 11 నెలలుగా త్రిఫ్ట్ ఫండ్ నిధులు రావడం లేదని,8 నెలలుగా ఆగిని చేనేత మిత్ర నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.నిలువ ఉన్న వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు.కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ పథకాలకు ప్రభుత్వం చేనేత చీరలను పంపిణి చేయాలని కోరారు.రైతు రుణమాఫీ మాదిరిగానే చేనేత రుణమాఫీ చేపట్టాలని ప్రభుత్వం పూచికత్తుపైన కార్మికులకు రూ.2లక్షల చొప్పున రుణాలు ఇవ్వాలని .ప్రింటెడ్ చీరలను వెంటనే ప్రభుత్వం అరికట్టాలని డిమాండ్ చేశారు. వయసుతో సంబంధం లేకుండా చేనేత బీమాను అమలు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత రంగానికి



రూ.2వేల కోట్లు కేటాయించాలని అన్నారు.తమ పోరాటం దీంతో ఆగదని ,ప్రభుత్వం స్పందించకుంటే మరిన్ని పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ వీవర్ల సంఘం ఆధ్యక్షుడు జూలూరు ఆంజనేయులు,కార్మిక సంఘం అధ్యక్షుడు తిరందాసు శ్రీనివాసులు, చేనేత పరిరక్షణ సేవా సమితి అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్,డిసిసిబి డైరెక్టర్ జూలూరు శ్రీనివాసులు,కౌన్సిలర్ రాధిక శ్రీనివాసులు,జాతీయ అవార్డు గ్రహీత గంజి యాదగిరి,కందగట్ల భావన ఋషి,ఉభయ కమిటి దేవాలయాల చైర్మన్ రావిరాల నగేష్,కర్నాటి శ్రీనివాసులు,పులిపాటి ప్రసన్న,రావిరాల శ్రీను,చెరిపల్లి కృష్ణ,చెరుపల్లి ఆంజయ్య, చిట్టిప్రోలు వెంకటేశం,దుస్స గణేష్,తదితరులు పాల్గొన్నారు.




## యుగ తులసి బంగారిగడ్డ గోశాల మూసివేత


..హైద్రాబాద్ గోమహా క్షేత్రానికి తరలింపు



**చండూరు రూరల్,28జూలై,ప్రభాతవార్త:** నిర్వహణాపరమైన సమస్యలు, గోపాలకుల కొరత తదితర కారణాలవల్ల నల్లగొండ జిల్లా చండూరు మండలం బంగారిగడ్డలో ఉన్న యుగ తులసి బంగారిగడ్డ గోశాల మూసివేశారు. అందులోని గోవులను హైద్రాబాద్ బాట సింగారంలో ఉన్న యుగ తులసి గోమహా క్షేత్రానికి తరలించారు.ఆ గోవులను గో ఆధారిత వ్యవసాయ రైతులకు త్వరలో ఉచితంగా అందజేయనున్నట్లు యుగతులసి చైర్మన్ కె.శివకుమార్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

<u>*మర్రిగూడ,28జూలై,ప్రభాతవార్త:*</u>



భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) బలోపేతానికి కృషి చేయాలని సిపిఐ మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కొండూరు గ్రామ శాఖ నిర్మాణ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడుతున్న సిపిఐ బలోపేతమైతే పేద మధ్యతరగతి ప్రజల,కార్మికుల,కర్షకుల ఉద్యోగ,ఉపాధి వర్గాలకు ప్రయోజనం జరుగుతుందని ఆయన అన్నారు.మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సిపిఐ కృషి చేస్తుందని అన్నారు.స్థానిక ఎన్నికలలో సిపిఐ బలంగా ఉన్న స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్,కార్యవర్గ సభ్యులు ఆకుల రఘుమయ్య,చల్లం పాండు రంగారావు, ఎరుకల నిరంజన్,గ్రామశాఖ కార్యదర్శి ఈద పెద్ద మారయ్య, సహాయ కార్యదర్శులు వడ్డేమాన్ వెంకటయ్య, బడేటి పెద్దయ్య, నాయకులు ఆకుల వెంకట్రామ్,పటేల్,రామరాజు, వెంకటయ్య సత్తయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## దీక్షను విజయవంతం చేయాలి

ముదిగొండ ఎల్లేష్ మాదిగ, పొట్ట మురళి మాదిగ

<u>*దేవరకొండ, జులై 28, ప్రభాతవార్త:*</u>



ఆగస్టు 6న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగే ఎమ్మార్పిఎస్‌టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ దీక్షను విజయవంతం చేయాలని ఎమ్మార్పిఎస్ టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి పొట్ట మురళి అన్నారు. ఆదివారం పట్టణంలో స్థానిక ఐబి గెస్ట్ హౌస్‌లో ఎమ్మార్పిఎస్ టిఎస్ నియోజకవర్గ కమిటి ఆధ్వర్యంలో దీక్ష కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్ద సంఖ్యలో మాదిగల ఢిల్లీకి తరలిరావాలని పిలుపునిచ్చారు. రిజర్వేషన్లు సాధించేందుకు పోరాటం చేస్తామని తెలిపారు. నాయకులు మద్దిమడుగు రవి, దర్శనం శివ, అందుగుల సైదులు, రవణంపల్లి వెంకటయ్య, ఏలేటి నరసింహ, ఎర్ర విజయ్, లక్ష్మణ్, తరి గోవర్ధన్, కుక్కమూడి లక్ష్మయ్య, పొట్ట అంజి, మహేందర్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతిగృహాలపై ప్రభుత్వ నిర్లక్ష్యం

<u>*కట్టంగూర్, జూలై 28,ప్రభాతవార్త*</u>



సంక్షేమ హాస్టల్లో సమస్యలు తిష్ట వేశాయని పరిష్కరించడానికి అవకాశాలున్న పట్టించుకోవడంలేదని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున విమర్శించారు. కట్టంగూరు మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్లో అధ్యయన యాత్రలో భాగంగా సర్వే నిర్వహించారు.ఈసందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ఎస్సీ హాస్టల్ కిరాయి బిల్డింగ్ కానీ తాగడానికి ఫిల్టర్ వాటర్ లేవు,నల్ల నీళ్లు లేవని బకెట్ల ద్వారానే నీళ్లు తోడుకొని స్నానం చేసే పరిస్థితి ఉందని వాపోయారు. ఒక్క బాత్రూం కూడా లేదని, లోట పట్టుకొని ఆరు బయటకు వెళ్లే స్థితి కొనసాగుతుందన్నారు. నేటికీ ఒక నెల పాఠశాలల ప్రారంభమైనప్పటికీ నోటు పుస్తకాలు ఇవ్వలేదని,పెట్టె,గ్లాసులు,బట్టలు,చెప్పులు,బెడ్ షీట్స్ అన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెనూ పాటించాలని కోరారు. జిల్లావ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో అధ్యయన యాత్రలు జరుగుతున్నాయని సమస్యలు పరిష్కార మయ్యే విధంగా ప్రయత్నాలు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంటెపాక కృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీంద్రకుమార్,కట్టంగూరు మండల కార్యదర్శి చిలుముల రామస్వామి, నార్కట్ పల్లి మండల కార్యదర్శి దండు రవి,సైదులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యం

పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాలనర్సింహగౌడ్

<u>*కట్టంగూర్, జూలై 28,ప్రభాతవార్త*</u>




నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా పనిచేస్తానని పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ మండల నాయకులు పెద్ది బాలనర్సింహగౌడ్ పేర్కొన్నారు. ఆదివారం మండలకేంద్రానికి చెందిన చిలకమర్రి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబాన్ని పరా మర్శించి రూ.ఐదు వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈసంద ర్భంగా పెద్ది బాలనర్సింహగౌడ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఆదుకోవడమే లక్ష్యంగా పెద్ది ఫౌండేషన్ పనిచేస్తుందన్నారు. ఈకార్య క్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, బిఆర్ఎస్ మండల నాయకులు నోముల వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచి అంతటి శ్రీను, పొడిచేటి సైదులుగౌడ్, రెడ్డిపల్లి మనోహర్, యర్కల మల్లేష్‌గౌడ్, పోగుల సాయికుమార్, చిలకమర్రి పోతులూరు, చిలకమర్రి రవీంద్రచారి,చిలకమర్రి కోటేశ్వర్, చిలకమర్రి యలమంద, వెంకటేశ్వర్లు కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

<u>*రామన్నపేట, జూలై28 ప్రభాతవార్త*</u>



మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన గురజాల లక్ష్మారెడ్డి ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందగా బాదిత కుటుంబానికి ఏ.ఐ.టీ.యూ.సి లారీ డ్రైవర్స్, క్లీనర్స్ మండల సంఘం ఆద్వర్యం లో ఆదివారం 26వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిం చారు. ఈ సందర్భంగా సంఘం మండల అద్యక్షులు బత్తుల సత్తయ్య మాట్లాడుతూ లక్ష్మారెడ్డి కుటుంబానికి లారీ డ్రైవర్స్, క్లీనర్స్ సంఘం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలగోని గణేష్, వీరమళ్ళ రామలక్ష్మయ్య, బుర్ర శ్రీశైలం, బోయపల్లి మల్లేశం, రేపాక రమేష్, వీరమళ్ళ నర్సింహ, మాధవరెడ్డి, వి.రామనర్సింహ, కొండగడప వెంకటేశ్, కొండగడప అర్జున్, గోలి నవీన్ పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

### రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగవెల్లి ఉపేందర్

*మిర్యాలగూడ, జూలై 28 (ప్రభాతవార్త)*

ఉద్యోగుల, పెన్షన్‌దారుల ప్రయోజనాలను భంగం కలిగించేలా ఉన్న సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్‌విధానాన్ని పునరుద్ధరించాలని టిఎస్‌సిపిఎస్‌ఈయు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగవెల్లి ఉపేందర్ అన్నారు. ఈ మేరకు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)కి వినతిపత్రాన్ని అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించినఆయన పాత పెన్షన్ విధానం పునరుద్ధరణకు కాంగ్రెస్ ప్రభుత్వం సుముఖంగా ఉందని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సిపిఎస్ విధానాన్ని రద్దు చేసేలా కృషి చేస్తానన్నారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినవిశ్రాంత సిపిఎస్ ఉపాధ్యాయులు(వృత్తివిద్య) ఎద్దు ఉపేందర్ కుటుంబానికి ఉద్యోగ ఉపాధ్యాయుల సహకారంతో సేకరించినమూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. టిఎస్‌సిపిఎస్‌ఈయు చేయూత కార్యక్రమం వచ్చే నెల 4నమిర్యాలగూడలో నిర్వహిస్తున్నందున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్రఉపాధ్యక్షులు ఠాగూర్ సురేందర్‌సింగ్, దివ్యాంగుల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోల సైదులుము దిరాజ్,ధర్మానాయక్, కృష్ణకాంత్, యోగేందర్, సతీష్‌కుమార్, మాలు, శంకర్, సుధాకర్, నర్సింహ, పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎఐఎఫ్‌డిఎస్ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

### విద్యార్థి లోకానికి అండగా ప్రగతిశీల పోరాటం

### ఎఐఎఫ్‌డిఎస్ జిల్లా అధ్యక్షులు పోతుగంటి కాశీ

*మిర్యాలగూడ, జూలై 28 (ప్రభాతవార్త)*

మనువాద మత ఛాందస భావాలను ఎఐఎఫ్‌డిఎస్ దేశ వ్యాప్తంగా వ్యతిరేకిస్తూ శాస్త్రీయ విద్యా విధానం కావాలని, ప్రైవేట్ యూనివర్సిటీ బిల్లులకు వ్యతిరేకంగా, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేసి కామన్ స్కూల్ విద్యావిధానంపై అనేక పోరాటాలు చేసిందని ఎఐఎఫ్‌డిఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోతుగంటి కాశీ, వస్కుల భారత్‌లు అన్నారు. ఆదివారం అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఎఐఎఫ్‌డిఎస్) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆగస్టు 1, 2 తేదీల్లో హైదరాబాద్‌లోని బిఎస్‌హాల్ ఓంకార్ భవన్‌లో ఎఐఎఫ్‌డిఎస్ జాతీయ జనరల్‌బాడీసమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విద్య కాషాయీకరణ చేయడమే ఏజెండాగా పనిచేస్తుందన్నారు. దేశ స్వాతంత్రపోరాటంలో ముఖ్యపాత్ర పోషించిన విప్లవకారుల చరిత్రలను పాఠ్యపుస్తకాల నుండి తొలగించిందన్నారు. భవిష్యత్‌లో విద్యార్థి లోకానికి అండగామరెన్నో ప్రగతిశీల పోరాటాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, భరత్, గురుస్వామి, శివ, అధిత్య, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.



## వాటర్ ప్లాంట్, సీసీ కెమెరాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ అయిలయ్య

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదగిరిగుట్ట మండలంలోని బహుపేట గ్రామంలో సీసీ కెమెరాలు, వాటర్ ప్లాంట్‌ను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయిలయ్య మాట్లాడుతూ .. నేర నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడాయన్నారు. ప్రజలకు మంచినీరు అందించాలనే ఉద్దేశంతో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, డీసీపీ రాజేష్‌చంద్ర, ఏసీపీ, సీఐలు, కాంగ్రెస్ కార్యకర్తల, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కార్యవర్గ సభ్యులుగా తాడూరి రాజ్‌కుమార్



*భువనగిరి రూరల్, ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ ఓబీసీ కార్యవర్గ సభ్యులుగా పట్టణానికి చెందిన తాడూరి రాజ్‌కుమార్‌ను నియమిస్తూ ఆదివారం ఓబీసీ జిల్లా అధ్యక్షుడు దుర్గవతి లక్ష్మీనారాయణగౌడ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన రాజ్‌కుమార్ మాట్లాడుతూ .. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు ఓబీసీలను ఏకం చేసి బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తన నియమానికి సహకరించిన నాయకులందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీశ్రీనివాస చిల్డ్రన్స్ హస్పిటల్‌లో ఉచిత వైద్యశిబిరం

*భువనగిరి రూరల్, ప్రభాతవార్త :*

శ్రీనివాస చిల్డ్రన్ హస్పిటల్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన నీలిమ హస్పిటల్ సౌజన్యంతో ఆదివారం కుమ్మరివాడలోని శ్రీ వినాయక దేవాలయం వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో 500ల మందికి, బీపీ, షుగర్, థైరాయిడ్ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో శ్రీనివాస హస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ తాడూరు నరోత్తం, చిన్న పిల్లల వైద్యుడు డా.ప్రమోద్‌కుమార్, వార్డు కౌన్సిలర్ వడిచర్ల లక్ష్మీ కృష్ణయాదవ్, మాజీ కౌన్సిలర్‌లు తాడూరు భిక్షపతి, తాడూరు నరసింహ, నాయకులు తాడూరు కిష్టయ్య, చిన్నగారి బలరాం, దాసరికుమార్, నరాల శంకర్, నరాల పాండు, ఎంకే శ్రీధర్, బాల్‌శంకర్, కృష్ణ, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ వార్త

# వైద్య ఆరోగ్యశాఖ బదిలీల్లో అక్రమాలపై విచారణ చేపట్టాలి

### -మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు

*మిర్యాలగూడ, జూలై 28 (ప్రభాతవార్త)*

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా వైద్య ఆరోగ్యశాఖలో కౌన్సిలింగ్ విధానంలో పారదర్శకత లోపించి oదనిమట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు అన్నారు. ఆదివారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సాధారణ బదిలీల్లో అనుసరించిన ప్రభుత్వమార్గదర్శకాల మేరకు సీనియార్టీ, స్పౌజ, దివ్యాంగులు తదితర కేటగిరిల మేరకు ఇచ్చి కాలను ఎంపిక చేసుకునే అవకాశం ఉద్యోగులకు ఉన్నప్పటికీవైద్య ఆరోగ్యశాఖలో జరిగిన బదిలీల్లో వాటిని పక్కనపెట్టి పైరవీలకే ప్రాధాన్యతనిచ్చారన్నారు. ఖాళీల వివరాలపై స్పష్టత లేకపోగా, వాటిపై అధికారులు గోప్యతపాటించి అర్హులైన వారికి తీరని అన్యాయం చేశారన్నారు. మహిళలు వికలాంగులు అనే విచక్షణ లేకుండా దూర ప్రాంతాలకు బదిలీ చేశారన్నారు. దీంతో వైద్యారోగ్యశాఖలోపనిచేసే స్టాఫ్ నర్సులు, హెడ్‌నర్సులు, ఫార్మసిస్టులు, గ్రేడ్-1, గ్రేడ్-2, ల్యాబ్ టెక్నీషియన్స్ తదితరులకు తీరని అన్యాయం జరిగిందన్నారు.దీనిపై శాఖ పరంగా విచారణచేపట్ట బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు

## గిరిజన సంప్రదాయానికి ప్రతీక తీజ్

*మిర్యాలగూడ, జూలై 28 (ప్రభాతవార్త)*



గిరిజన సంప్రదాయానికి తీజ్ వేడుకలు ఎంతో ప్రత్యేకత ఉందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు.ఆదివారం దామరచర్ల మండలంలోని గణేష్‌పాడ్‌లో నిర్వహించిన తీజ్ వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పాడి పంటలు, కుటుంబాల సంక్షేమం కోసం మొలకల బుట్టలు ఊరేగింపు మంచి సంప్రదాయమన్నారు. అనంతరం గిరిజన సంప్రదాయ నృత్యాలతో యువత అలరించారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

*నాగారం 28 (ప్రభాతవార్త)*



నాగారం మండల పరిధిలోని పసునూరు గ్రామానికి చెందిన అంబటి వెంకయ్య, నాగారం బంగ్లా గ్రామానికి చెందిన బుర్రి బుచ్చిరెడ్డి నాగారం మండల కేంద్రానికి చెందిన మంగదుడ్ల లచ్చయ్యలు ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న స్థానిక శాసన సభ్యులు మందుల సామేల్ ఆదివారం మృతుల కుటుంబాలను సందర్శించి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి బుర్రి బుచ్చిరెడ్డి కుటుంబానికి పదివేల రూపాయలు అంబటి వెంకటయ్య కుటుంబానికి రూ.5000,మంగదుడ్ల లచ్చయ్య కుటుంబానికి రూ.5000 ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, కన్నెబోయిన వెంకటభిక్షం, జాజుల వీరయ్య, భయం వెంకన్న, పంది శ్రీను, పొదిల నరేష్, పానుగంటి నరసింహరెడ్డి, ఆవుల నరేష్ తదితరులు ఉన్నారు.

# చలో హైద్రాబాద్ విజయవంతం చేయాలి

**జిపి కార్మికుల మండల అధ్యక్షులు వెంకటయ్య**



పెన్‌పహాడ్,28జూలై,ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 30న సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించే చలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు రణపంగ వెంకటయ్య జిపి కార్మికులకు పిలుపునియ్యారు. ఆదివారం ఆయన ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని,జిపి కార్మికులను పర్మినెంట్ చేయాలని,మరణించిన కార్మికుని కుటుంబానికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియాతోపాటు ఒకరికి ఉద్యోగం,దహన సంస్కారాలకు ఇచ్చే 10వేల రూపాయలను 30 వేలకు పెంచాలని,అర్హులైనవారిని సహాయ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని, పిఎఫ్,ఈఎస్‌ఐ సౌకర్యం తదితర 11డిమాండ్‌లతో కూడిన సమస్యలపై ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్రంలో 1279 గ్రామ పంచాయతీలకు గాను 52వేలమంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని జనాభా ప్రాతిపదికన గ్రామ పంచాయతీ కార్మికుల సంఖ్య పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు నారాయణ,నాగరాజు,సైదులు,శ్రీనివాస్,శ్రవణ్,తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎస్‌సీవీఎన్ ఫౌండేషన్

కొండమల్లేపల్లి, జూలై 28 ప్రభాతవార్త:



మండల పరిధిలోని కొత్తబావి గ్రామానికి చెందిన దోమలి పద్మ ఇటీవల మృతి చెందడంతో ఆమె ముగ్గురు పిల్లలు అనాథలుగా మారారు. విషయం తెలుసుకున్న నల్లగొండ జిల్లాకు చెందిన ఎస్‌సీవీఎన్ ఫౌండేషన్ నిర్వహకులు ఆదివారం కొత్తబావి గ్రామంలోని వారి ఇంటికి వెళ్లి రూ.13వేలు, 25కెజీల బియ్యం ఆర్థిక సహాయం అందజేశారు. తల్లిదం డ్రులు ఇద్దరు చనిపోవడం బాధాకరమని కుటుంబానికి చేయూతగా ప్రతి ఒక్కరు ఉండాలని ఫౌండేషన్ నిర్వహకులు చైర్మన్ రాకేష్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో దిలీప్, శంకర్, నజీర్, నాగరాజు, నగేష్, జగదీష్, ఏరుకొండ, రాము, నిరంజన్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే బాలునాయక్

కొండమల్లేపల్లి, జూలై 28 ప్రభాతవార్త:



మండల పరిధిలోని గాజీనగర్ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నేనావత్ జైపాల్ నాయక్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓవైసీ హాస్పిటల్ నందు చికిత్స పొందుతునా న్రు. విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఓవైసీ ఆసుపత్రికి చేరుకొని నేనావత్ జైపాల్ నాయక్ ఆరోగ్య పరిస్ థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే వైద్యులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్, సైదా నాయక్, శంకర్, విజయ్, జబ్బర్‌లాల్, తుక్క నాయక్, రవి తదితరులు పాల్గొన్నారు.

# అసంబద్ధ కార్మిక చట్టాలతో కార్మికులకు ఇబ్బందులు

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 28 ప్రభాతవార్త
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అసంబద్ధ కార్మిక చట్టాలతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి నాగన్నగౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలో జరిగిన ఎస్‌డబ్ల్యుసి హమాలీ యూనియన్ నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రం నాలుగు కోడ్‌లుగా తీసుకు రావడం వలన సంస్థల యాజమాన్యాలు కార్మికుల పట్ల గుత్తాధిపత్యం వ్యవహరించడంతోపాటు సరైన పనికి సరైన వేతనాలు చెల్లించడం లేదన్నారు. కేంద్ర వైఖరిపై త్వరలో కేంద్ర కార్మిక సంఘాలతో జాతీయ ఐఎన్‌టియుసి అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి నేతృత్వంలో దేశవ్యాప్తంగా కార్యాచరణ చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.



ఈ సమావేశంలో చింతకాయల రాము, కందుల వెంకన్న, గుంజా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గవాగుపై నో'వాక్'- అడ్డంగా చేపల దుకాణం

**-ప్రజల రాకపోకలకు తీవ్ర ఆటంకం**

**-నిత్యం ఇదే తంతు..పట్టించుకునేవారెవ్వరూ..?**

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
ఇల్లెందు పట్టణంలోని బుగ్గవాగు పాత వంతెనను రూ.లక్షలు వెచ్చించి మరమ్మత్తుల చేయించి మరీ వినియోగంలోకి తీసుకొచ్చారు. ప్రధాన వంతెనకు ప్రత్యామ్నాయంగా పాదచారులకు ద్విచక్రవాహనదారులకు ఉపయోగపడుతుందని అందరూ భావించారు. నిత్యం వేలాది మంది పట్టణ ప్రజలు ఈ పాతవంతెన మీదుగా రాకపోకలను సాగిస్తున్నారు..ఇంత వరకు బాగానే ఉన్నా ఆదివారం వస్తే చాలు ఈ బుగ్గవాగు వంతెన చాపల విక్రయదారులకు అడ్డాగా మారిందనే చెప్పొచ్చు. ఏకంగా పాతవంతెనను బ్లాక్ చేసి మరీ చేపలను నిర్వఉంచే వాహనాన్ని వంతెనపై నిలిపి రోడ్డుపైనా విక్రయాలను చేపడుతున్నారు. అడిగేవారెవ్వరూ అనే ధీమానో లేక పట్టించుకునే వారెవ్వరులేరులే అనే పట్టింపులేని తనమో తెలీదు కానీ ఎంచక్కా చేపల విక్రయాలు చేపడుతూ ఇష్టానుసారంగా చేపల విక్రయాలు చేపడుతూ ప్రజలకు ఇబ్బందికరంగా మారుతున్నారు. గతంలో ఇదే విషయమై పలుమార్లు విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకొచ్చినా ఫలితం మాత్రం శూన్యమంటూ ప్రజలు వాపోతున్నారు. మరో పక్క వంతెనకు అవతలిపక్క కొత్తబస్టాండ్ వెల్లే దారిలో రహదారి పక్కనే చేపల విక్రయాలు చేపడుతూ చేపలను నిల్వఉంచిన నీటిని రహారిపైనే పారబోయడం చేపల వ్యర్థాలతో దుర్వాసన వస్తుందనే విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా మార్పు రాకపోవడం పట్ల అధికారుల తీరుపై ప్రజల్లో అసహనం వ్యక్తమవుతుంది. బుగ్గవాగుపై రహదారిని బ్లాక్ చేసి మరీ చేపల విక్రయాన్ని కొనసాగిస్తున్న తీరుపై ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వైనంపై అధికారులు, పాలకులు పట్టించుకుంటారా లేక పర్వాలేదులే అన్నట్లుగా వదిలేస్తారో వేచి చూడాలి మరీ అంటున్నారు పురవాసులు.

# సూర్యాపేట వార్త

## ఆపన్నులకు అభయహస్తం అందిస్తాం

**ధర్మరక్ష ఫౌండేషన్**

త్రిపురారం,28జూలై,ప్రభాతవార్త:



ఆపదకాలంలో నిరాశ్రయులైన ఆపన్నులకు అభయ హస్తం అందించడమే తమ కర్తవ్యమని ధర్మరక్ష ఫౌండేషన్ అధ్యక్షులు అనుముల నవీన్ కుమార్ అన్నారు.ఆదివారం మండలంలోని లోక్య తండాకు చెందిన ధనావత్ కొండల్ నాయక్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడటంతో వైద్యఖర్చుల నిమిత్తం 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు.అదేవిదంగా రూప్లా తండాకు చెందిన ధనవత్ నాగ కుటుంబానికి నిత్యావసర సరుకుల కొనుగోలు నిమిత్తం 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి మేదరి సైదులు,సభ్యులు గోవిందు నాయక్,లచ్చు నాయక్,కాంతారావు, కోటేష్ నాయక్,తదితరులు ఉన్నారు.

## మన్ కీ బాత్‌ను వీక్షించిన బీజేపీ నాయకులు

ప్రభాతవార్త, సూర్యాపేట :



సూర్యాపేట పట్టణ కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం బీజేపీ నాయకులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సంకినేని అరుణ్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎం.డీ.అబీద్, జిల్లా ఉపాధ్యక్షుడు చల్లమల్ల నరసింహా, జిల్లా అధికార ప్రతినిధి పల్స మల్సూర్‌గౌడ్, జిల్లా కార్యదర్శులు సంద్యాల సైదులు, సలిగంటి శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆరూరి శివ, తోనకునూరి సంతోష్‌కుమార్, జిల్లా నాయకులు గట్ల ఉమేష్, నూకల శైలేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అనగాష్టమి వ్రతం

ప్రభాతవార్త, సూర్యాపేట :



అనగాష్టమి వ్రతం ఎంతో పవిత్రమైందని శ్రీసాయి మందిరం అధ్యక్షుడు కర్ణాటి రవికుమార్ తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సాయినగర్ లోగోల శ్రీసాయిబాబా మంది రంలో ఆదివారం అష్టమిని పురస్కరి ంచుకుని అనగాష్టమి వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. భూలోకంలో శ్రీమహావిష్ణువు అంశయన శ్రీదత్తాత్రేయ స్వామి స్వయంగా చేసిన వ్రతం అనగాష్టమి వ్రతం అని అన్నారు. వ్రత విశిష్టతను తెలిపారు. ఈ కార్యక్రమంలో మందిర కోశాధికారి పోతుగంటి మల్లికార్జున్, అర్చకులు వలివేటి విశ్వేశ్వర శర్మ, గంగాధర శర్మ, భక్తులు సవరాల పద్మావతి, సోమరాజ్యలక్ష్మి, బచ్చు నీరజ, బొమ్మిడి పద్మ, నూక భవాని, పొద్దుటూరు విజయలక్ష్మి, రాచకొండ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు విస్మరిస్తే ఉద్యమిస్తాం



తిరుమలగిరి,జూలై28, ప్రభాతవార్త : పాలకులు ప్రజా సమస్యలు విస్మరిస్తే ప్రజా ఉద్యమాలు తప్పవని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్న చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మల్లీశ్వరి థియేటర్‌లో సీపీఐ మండల విస్తృత నిర్మాణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పేదలకు ఇచ్చే సంక్షేమ పథకాలు ఉచితంగా ఇస్తున్నట్లుగా ప్రభుత్వాలు గొప్పలు చెబుతున్నప్పటికి పేదలు కట్టిన పన్నుల ద్వారా వచ్చిన డబ్బులతోనే అనే విషయాన్ని పాలకులు గుర్తించుకోవాలని, పేదలకు ఇచ్చే రేషన్ బియ్యం నాణ్యత లేనివి ఇవ్వడం వలన అవి తప్పుదోవ పడుతూ నిరుపయోగం అవుతున్నాయని, తక్షణమే సన్నబియ్యం ఇవ్వాలని, ఉచిత విద్య, వైద్యం పేదలకు అందించి, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించి ప్రతి పేదవాడికి కూడు, గూడు, అందిన రోజే జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని చెప్పారు. వీటిని పాలకులు విస్మరిస్తే ప్రజాపోరాటాలు నిర్వహిస్తామని చెప్పారు. పార్టీని, ప్రజా సంఘాలను పటిష్ట పరిచి స్థానిక సంస్థలను పార్టీను ముందు ఉంచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జెబవాడ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లెంల యాదగిరి, కంబాల శ్రీనివాస్, దేవర మల్లీశ్వరి, మహిళ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఉత్పతల కోటమ్మ, తిరుమలగిరి మండల కార్యదర్శి ఫయాజ్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జంపాల మల్లయ్య, ఎం.డీ.ఇక్బాల్, శ్రీకాంత్, వెంకన్న, మల్లయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాంకు ఘననివాళి

## పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్



రాజాపేట, ప్రభాతవార్త : మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం వర్ధంతిని పురస్కరించుకుని రాజాపేటలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజాపేట శ్రీరామకృష్ణ సాయి మందిరం వద్ద ఏర్పాటు చేసిన బీజేపీ మండల విస్తృత స్థాయి సమావేశం దాచేపల్లి రాజు అధ్యక్షతన జరగగా పాశం భాస్కర్ పాల్గొని అబ్దుల్‌కలాం దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయని, పార్టీ బలోపేతం కావడానికి ముఖ్యంగా గ్రామాల్లో, వార్డు సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీ, జడ్పీటీసీలు గెలవాలని, అందుకోసం కార్యకర్తల కృషి ఎంతో అవసరమని అన్నారు. గ్రామాల్లో పార్టీ పటిష్టమైతే రాబోయే కాలంలో ఎమ్మెల్యే, ఎంపీలు, పార్టీ అభ్యర్థులు సులభంగా గెలవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్‌గౌడ్, ఎల్బీనగర్ ప్రభారి ఏసీరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, ఆలేరు ఇంచార్జ్ కానుగంటి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనునాయక్, బీజేపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు బుల్లెట్ మాధురిచంద్ర, మాజీ అధ్యక్షుడు క్రాయితి బాల్‌రెడ్డి, ఓబీసీ సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరి లక్ష్మణ్, పొన్న సంతోష్, జన సిద్దులు, శంకర్, దిడ్డినరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో మా గోడును వినిపించిన బీర్ల అయిలయ్యకు కృతజ్ఞతలు

రాజాపేట, ప్రభాతవార్త : అసెంబ్లీలో తమ గోడును వినిపించిన ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు వీఆర్వోల పక్షాన జిల్లా వీఆర్వోల సంఘం పూర్వ ప్రధాన కార్యదర్శి గుర్రాల బాలకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వీఆర్‌వో వ్యవస్థ పునరుద్దరించడం గురించి, వివిద రకాల సమస్యల పరిష్కరించాలని, రాష్ట్రంలోని అందరూ శాసనసభ్యులకు ఇచ్చిన మెమోరాండంలో భాగంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శాసనసభలో గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థలో భాగంగా వీఆర్వో, వీఆర్‌ఏ వ్యవస్థలను రద్దుచేసి రెవెన్యూ వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన విషయంపై రెవెన్యూ శాఖ సమస్యలను సభ దృష్టికి తీసుకురావడం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందని అన్నారు.



## ఎస్సై నాగుల ఉపేందర్‌కు ప్రజాసేవా సమితి సత్కారం

రాజాపేట, ప్రభాతవార్త :



రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన ప్రజా సేవా సమితి సభ్యులు ఆదివారం రాజాపేట సబ్ ఇన్స్‌పెక్టర్‌గా వచ్చిన నాగుల ఉపేందర్‌యాదవ్‌ను ప్రజా సేవా సమితి బృందం కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మాటూరిశ్రీనివాస్‌గౌడ్, ఉప అధ్యక్షుడు దొడ్డిగ రమేష్, జనరల్ సెక్రటరి పోతరాజు శేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మాటూరి బాలరాజు, కో.ఆర్డినేటర్ ఘనపురం శ్రీకాంత్, మాటూరి వెంకటేష్‌గౌడ్, యాదారి సర్కిల్ ఎలక్ట్రానిక్ మీడియా 10టీవీ రిపోర్టర్ గుండ్ల వెంకటేశ్‌గౌడ్‌లు స్వాగతం పలికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. చల్లూరు, కాల్వపల్లి గ్రామాలలో ప్రజా సేవా సమితి చేస్తున్న సేవా

## మృతుని కుటుంబానికి ప్రజా సేవా సమితి సాయం

రాజాపేట, ప్రభాతవార్త : రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన కీర్తి గౌరయ్య ఇటీవల చనిపోగా కుటుంబాన్ని ప్రజా సేవాసమితి ఆదివారం పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు అధ్యక్షుడు మాటూరిశ్రీనివాస్‌గౌడ్, ఉప అధ్యక్షుడు దొడ్డిగ రమేష్, జనరల్ సెక్రటరి పోతరాజు శేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మాటూరి బాలరాజు, కో.ఆర్డినేటర్ ఘనపురం శ్రీకాంత్, మాటూరి వెంకటేష్‌గౌడ్, యాదారి సర్కిల్ ఎలక్ట్రానిక్ మీడియా 10టీవీ రిపోర్టర్ గుండ్ల వెంకటేశ్‌గౌడ్, కుటుంబసభ్యులు, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



# యాద్రాద్రి భువనగిరి వార్త

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆలేరు, ప్రభాతవార్త :



ఆలేరుమున్సిపల్ పరిధిలోని 6వ వార్డు బహదూర్‌పేటలో శాంతినగర్ జంగాల కాలనీకు చెందిన కళ్ళెం బాలనర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ 6వ వార్డు గ్రామశాఖ అధ్యక్షుడు వట్టిపల్లి శ్రీనివాస్ రూ.5వేలు, అంగడి ఆంజనేయులు 50 కేజీల బియ్యం, వట్టిపల్లి సిద్ధిమల్లయ్య రూ.1000 మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎం.ఏ.ఏజాజ్, సీనియర్ నాయకులు వట్టిపల్లి సిద్ధిరాజు, కుళ్ళ నర్సింహులు, సత్తయ్య, వల్లపు ఉప్పలయ్య, పల్లె శ్రీనివాస్, వట్టిపల్లి లక్ష్మణ్, వినయ్, కుమార్, రాజేష్, సారయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బీజేపీ శ్రేణులు

**-హాజరైన మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురిచంద్ర**

ఆలేరు, ప్రభాతవార్త :



ఆలేరు పట్టణంలోని బీసీ కాలనీలో మహిళలతో కలిసి ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని మహిళలతో కలిసి మాధురి చంద్ర వీక్షించారు. కార్యక్రమం అనంతరం మహిళలతో మాట్లాడుతూ .. ప్రతి నెల మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించాలని విజ్ఞప్తి చేశారు. నరేంద్రమోడీ మహిళలకు పెద్ద పీట వేస్తున్నారని, మహిళల కోసం అనేక పథకాలను తీసుకొచ్చారని గుర్తు చేశారు. మహిళా మోర్చా మహిళల సమస్యలపై పోరాటానికి సిద్ధమవుతుందని, మీరంతా కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షురాఉల చింతకింది కీర్తి, విజయలక్ష్మి, శైలజ, ప్రమీల, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

రాజాపేట, ప్రభాతవార్త : రాజాపేటకు చెందిన ఇటీవల మరణించిన తాళ్ళపల్లి ఎల్లమ్మ కుటుంబానికి గౌటే లక్ష్మణ్ 50 కిలోల బియ్యం ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూసరాజు, వరిమడ్ల కనకయ్య, గుర్రం శ్రావణ్, గౌటే ప్రశాంత్, గౌటే భాస్కర్, గౌటే కృష్ణ, అరుణ్, దారుల నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 28 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని 14వ వార్డుకు చెందిన సిగినేని హరీష్‌కు మంజూరైన సిఎం సహాయనిధి చెక్కును ఆదివారం 14వ వార్డు కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలోఅందజేశారు. ఈ సందర్భంగా ఆ వార్డు అధ్యక్షులు కోలపూడి యోహాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందేలా చేస్తామన్నారు. వార్డులో సిఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణలక్ష్మి, ఇతర ఏ పథకాలకైనా పైరవీ కారుల వద్దకు పోవద్దని సూచించారు. అర్హులైన వారికి మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సహకారంతో ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దారపు రామకృష్ణ, దుగ్గి సైదులు, మామిడి అశోక్, లక్ష్మణ్ సైదులు, శివనేని అబ్రహాం, బాబు, వీరబాబు, కోలపూడి దేవమణి, విక్రమ్, రాజా, తిరుపయ్య, సువార్త, త్రివేణి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ వార్త

# పిఆర్‌టియు సభ్యత్వ నమోదు

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 28 ప్రభాతవార్త

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పిఆర్‌టియు నిరంతరం కృషి చేస్తుందని సంఘ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తీగల నరేష్ అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలో పిఆర్‌టియు టిఎస్ హుజూర్‌నగర్ మండలశాఖ యూనియన్ సభ్యత్వ నమోదుతోపాటు ప్రచార కార్య క్రమ ం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ మండల అధ్యక్షులు వేముల శ్రీనివాస్, మండల కార్యదర్శి బొల్లా కవిత, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెనుగొండ శ్రీనివాస్, నలబోలు శ్రీనివాసరెడ్డి, ఎండి.అలీఫ్, జయవాణి, మన్నెం వెంకటరెడ్డి, మాతంగి ప్రభాకర్, మధుసూదన్‌రెడ్డి, పోరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనునాయక్, బాబునాయక్, వేణు, మీరావలి, కొప్పుల బ్రహ్మరెడ్డి, సత్యనారాయణ, బేబి రాణి, జయమ్మ, పురుషోత్తం, నాగశ్రీ, రవీందర్‌రెడ్డి, షబానా, అశోక్, సీత, శాంత, రేణు, మైసయ్య, రాంబాబు,జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ముత్యాలమ్మ అమ్మవారి సారె సమర్పణ

హుజూర్‌నగర్‌రూరల్ జూలై 28 ప్రభాతవార్త



శ్రీ శైవక్ వనితా శక్తి ఆధ్వర్యంలో పట్టణంలోని ముత్యాలమ్మ తల్లికి ఆదివారం చివరి ఆఖరు రోజు కావడంతో మహిళలు అమ్మవారికి ఘనంగా బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా మహిళ భక్తులు రక రకాల పిండి వంటలు చేసుకొని వచ్చి భక్తి శ్రద్దలతో అమ్మవారి సారె సమర్పించి ఒడి బియ్యం పోసి వారి మొక్కులుచెల్లించుకున్నారు. అనంతరం పట్టణ వనితా శక్తి అధ్యక్షురాలు త్రిపురమళ్ల నాగలక్ష్మి మాట్లాడుతూ ముత్యాలమ్మ దయతో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండి ఆయురారోగ్యాలతో ప్రజలందరు సుఖంగా ఉండాలని అన్నారు. ఈ కార్య క్రమంలో సంఘ కార్యదర్శి తమ్మన సుజాత, కోశాధికారి ఉప్పల పద్మ,అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐటీయుసీ మొదటి మహాసభ

ఆళ్లపల్లి జూలై 28 ప్రభాతవార్త:

మండల పరిధిలో కేంద్రం కార్మికుల నిధులను బడ్జెట్‌లో మంజూరు చేయలేదని నలభై నాలుగు చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లగా మార్చాలని కుట్రపన్నుతున్న కేంద్రంలోని మోడి ప్రభుత్వం చేస్తుందని ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి నరాటి ప్రసాద్ అన్నారు.శనివారం ఆళ్లపల్లి మండల పరిధిలో ఏఐటీయూసీ మొదటి మహాసభ ఘనంగా నిర్వహించారని ఆ మహాసభలో జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శి నరాటి ప్రసాద్,కంచర్ల జమలయ్య మాట్లాడుతూ కొట్లాడి సాదించిన 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్‌లగా మార్చాలని కేద్రప్రభుత్వం కుట్రచేస్తుందని ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మి ఆదానీ అంబానీలకు ఒప్పజెప్పేందుకు కృషిచేస్తుందని వారన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో కార్మికుల నిధులు మంజూరు చేయకపోడానికి కారణమేమిటని వారి ఆవేదన వ్యక్తం చేశారు.సంఘటిత రంగాలలో కార్మికులు 2 కోట్లమంది ఎలాంటి ప్రయోజనం లేకండా చేశారని కనీస వేతనం కూడ అందలేని పరిస్థితి ఎర్పడ్డదని వారన్నారు.సంఘటీత రంగాలలో పని చేస్తున్న శ్రామిక జీవులకు ఏఐటీయూసీ దిక్సూసి వంటిదని కార్మికులకి ఏ కష్టం వచ్చిన ఏఐటీయూసి అండగా ఉంటుందని కార్మికులకు ఉద్యోగులకు హక్కుల కోసం స్వాతంత్రానికి ముందునుండే పోరాడుతుందని కార్మికులకు 8 గంటల పనివిదానం సంక్షేమ చట్టాలను సాదించి పెట్టింది ఏఐటీయూసి నేనని ఎన్నో పోరటాలు ప్రాణత్యాగాలతో సాదించుకున్న చట్టాలన్ని మోడి ప్రభుత్వం నిర్వీర్యం చేసి కుట్రలను పన్నుతుందని ఆరోపించారు.ఈలాంటి కుట్రలను కార్మిక వర్గం ఉద్యమాలతోనే తిప్పికొట్టి సంక్షేమ పథకాలను పరిరక్షించుకోవాని వారన్నారు

ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రేసుపల్లయ్య రైతు సంఘం ఉపాధ్యక్షులు ఇమ్మానుయెల్ మండల సాహకార్యదర్శి హనుమంతురావు కో ఆప్షన్ సభ్యులు రహీం అంగన్‌వాడి ఆశ మధ్యాహ్న భోజన వర్కర్లు గ్రామ పంచాయితీ ఆటో మ్యాజిక్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 28 ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో విద్యారంగానికి 7.3 శాతం మాత్రమే నిధులు కేటాయించిందని, కపిల్ సిబాల్ నివేదిక ప్రకారం 30శాతం నిధు లు కేటాయిస్తేనే విద్యారంగానికి న్యాయం జరుగుతుందని పిడిఎస్‌యు డివిజన్ అధ్యక్షులు కామాల ఉదయ్ అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రా మిక భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎని ్నకల సమయంలో కాంగ్రెస్ కమిటి అనేక వాగ్దానాలు ఇచ్చి విద్యార్థులకు, నిరుద్యోగులకు బడ్జెట్‌లో కనీస ప్రాధాన్యత ఇవ్వలేదని ఆవేదన వ ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలో భాగంగా ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని లేని పక్షంలో ఈనెల 31న పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ఛలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించి అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో భాను, ప్రవీణ్, మధు, గౌతమ్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూజా విధి విధానాలపై మహిళలకు శిక్షణ

నేరేడుచర్ల జూలై 28 ప్రభాతవార్త



ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో నేరేడుచర్లలోని శివాలయంలో శాస్త్రీయ పద్దతిలో జరుపుకునే పూజా విధానంపై మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.గృహిణులు ఇంట్లో నిత్యం చేసుకునే పూజల్లో తప్పులు దొర్లకుండా వాటిని శాస్త్రీయ పద్దతిలో జరుపుకునే విధంగా గత ఐదురోజుల నుంచి అర్చకులు నందుల లక్ష్మి నర్సింహశాస్త్రి అవగాహన కల్పించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా అర్చకులు లక్ష్మినరసింహశాస్త్రిని బంటు శ్రీనివాస్, ఒరుపాల అనితలు శాలువాల తోసత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి, వనితా క్లబ్‌ల సభ్యులతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికులకు న్యాయం చేయాలి

మేళ్లచెరువు జూలై 28 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో ఆదివారం జరిగిన మండల స్థాయి గ్రామపంచాయితీ కార్మికుల సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు వట్టెపు సైదులు మా ట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 30వ తేదిన గ్రామపంచాయితీ కార్మికుల ఛలో అసెంబ్లీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మల్టి పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని, ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని, అర్హత గల వారిని కార్యదర్శులుగా నియమించాలని, రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో వెంకన్న, మల్లికార్జున్, వెంకటి, మోష, వెంకటేశ్వర్లు, కిరణ్, ఉప్పలమ్మ, ఊర్మిళతోపాటు అన్ని గ్రామాల, గ్రామపంచాయితీల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీసూర్యదేవునికి ఘనంగా సహస్రనామ అర్చనలు

మేళ్లచెరువు జూలై 28 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ంలో ఆదివారం సందర్భంగా శ్రీసూర్యదేవునికి సూర్యనమస్కారములు, సహస్రనామ అర్చనలు, పారాయణములు, అభిషేకములు, హారతులు, గుడిసేవలు, దైవనామస్మరణ భజనలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంక టప్రసాదాచార్యులు, వాసుదేవాచార్య ులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సమష్టి నిర్ణయం కనుగుణంగా గుడి లెక్కలు తెలపండి

కారేపలి, జూలై 28, ప్రభాతవార్త : పెద్దమ్మతల్లి ఆలయానికి సంబంధించి ఆదాయ వ్యయాల వివరాలను తెలపాలని మాజీ సర్పంచ్ మండేపూడి రాణి, శ్రీనివాసరావు దంపతులకు తెలిపినా... ఇంతవరకు ఏలాంటి స్పందన రాలేదని పెద్దమ్మతల్లి ఆలయ కమిటీ చైర్మన్ తురక నారాయణ ఆదివారం పేర్కొన్నారు. కారేపల్లి పెద్దమ్మతల్లి దేవాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... పెద్దమ్మతల్లి ఆలయానికి 100సంవత్సరాల చరిత్ర ఉందన్నారు. ఆలయానికి సంబంధించి గ్రామ పంచాయితీలో నమోదు చేయబడిందన్నారు. నూతనంగా ఆలయ నిర్మాణ బాధ్యతలను 2017వ సంవత్సరంలో సింగరేణి సర్పంచ్‌గా ఉన్న మండెపూడి రాణికి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. గుడి నిర్మాణానికి అన్ని వార్గల దాతల సహాకారంతో నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు. వితరణ రూపంలో అమ్మవారికి అందజేసిన



కానుకలు, వస్తువులు, నగదు రూపంలో భారీగా పైకం వచ్చిందన్నారు. కొందరు దాతలు అందజేసిన నగదు సైతం వివరాలు తెలపాల్సి ఉందన్నారు. ఇటీవ జరిగిన పరిణామాల దృష్ట్యా ఆలయ నిర్వహణ బాధ్యతలు 25కులాలకు సంబంధించి నేతల సమక్షంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి ఆలయ నిర్వహణ బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు. నెల రోజుల క్రితం గుడికి సంబందించిన అమ్మవారికి వచ్చిన వస్తువులను నగదు వివరాలు తెలపాలని స్దానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వారు స్పందించలేదని తెలిపారు. ఈ విషయమై తాము చేసిన ఫిర్యాదు మేరకు పెద్దమ్మతల్లి ఆలయానికి సంబంధించి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తురక రాంబాబు, తురక సాంబయ్య, చొంతల సంపత్‌కుమార్, తురక రవి, హక్కుల నాగరాజు, వెంకటేశ్వరరావు, చింతల కృష్ణ, తురక కోటేశ్వరరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుండాల గుండే చప్పుడు లింగన్న

ఆళ్లపల్లి జులై 28 ప్రభాతవార్త: మండలపరిదిలో పోలీస్ ఎన్‌కౌంటర్‌లో చనిపొయున సీపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కాంమ్రేడ్ లింగన్న వర్దంతి గ్రామ గ్రామాన జరుకోవాలని రైతుకూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు సరేష్ పలుపునిచ్చారు. ఎన్నో సంవత్సరాల కాలనుండి భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం ఆదివాసి హక్కుల కోసం గిరిజన పేదల కోసం నిరంతరం అదివిలో ఉండి కేంద్ర రాష్ట్ర ప్రజా వ్యతిరేక విదనాలను వ్యతిరేకిస్తూ ప్రదాన పాత్ర పోషింస్తూన్న లింగన్న పై విచక్షన రహితంగా కాల్పులు జరిపి పట్టుకుని చంపారని లింగన్న ఏ ఆశయాలు కోసం పోరాడిండో ఆ ఆశయాలని ముందుకు తీసుక పోవాలని లింగన్న వర్దంతి గ్రామగ్రామాన జాపాలని వారు పిలుపునిచ్చారు.

# .కారేపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఎర్రమ్మతల్లికి బోనాలు

కారేపల్లి, జూలై 28,, ప్రభాతవార్త :



సింగరేని మండల పరిధిలో గల కారేపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం బోనాల పండుగ వేడుకకను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు అమ్మవారికి ఇంటి వద్ద వివిధ రకాల నైవేథ్యాలు తయారు చేశారు. డప్పు, వాయిద్యాల నడుమ కుటుంబ సమేతంగా సాంప్రదాయ దుస్తులను ధరించి బోనాలు ఎత్తుకొని గ్రామ నడిబొడ్డులో గల ఎర్రమ్మ తల్లి దేవాలయం వద్దకు చేరకున్నారు. అనంతరం అమ్మవారికి బోనాలను



సమర్పించిన తర్వాత ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు సిద్దంశెట్టి చిన్ననాగయ్య (ట్రాక్టర్ మెకానిక్) ఎర్రమ్మ తల్లి దేవాలయానికి మైకుసెట్‌ను వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రమ్మ తల్లి దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి హాస్పిటల్‌లో ఘనంగా కాపా జన్మదిన వేడుకలు

## రూ.3లక్షలతో పలు సేవా కార్యక్రమాలు

వైరా,జులై28,ప్రభాతవార్త: వైరాలోని స్థానిక లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి నందు గాట్ అంబాసిడర్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. జన్మదిన కేక్‌లను కాపా గోపాలరావు వైరా లయన్స్‌క్లబ్,గ్రేట్ విజన్ క్లబ్ సభ్యులతో కలిసి కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన సేవ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రేట్ విజ్ క్లబ్ అధ్యక్షులు తోటకర శ్రీకాంత్, లయన్స్‌క్లబ్ సభ్యుల మధ్య నిరుపేద విద్యార్థులకు రాయితీతో రెండు లాప్టాప్‌లు, నిరుపేదలకు నిత్యవసర వస్తువులు, కిట్లు పది మంది నిరుపేద కూరగాయల వ్యాపారులకు పది తోపుడు బండ్లను పంపిణీ చేశారు. 15మంది నిరుపేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ పేదలకు సాయం చేసినప్పుడే మానవజన్మకు సార్ధకతని పేదలు ఆదుకునేందుకు ధాతలు ముందుకు రావాలని



అన్నారు. సమాజంలో మనతో పాటు ఇతర వర్గాల ప్రజల కూడా సుఖసంతోషాలతో ఉండాలని, వారికి కావాల్సిన సహాయ సహకారాలు అందించినప్పుడే మానవజన్మకు సార్ధకత ఉంటుందని అన్నారు. అనాథలకు సాయం చేయాలనుకుంటే సహృదయంతో ముందుకు రావాలని ఆయన కోరారు. పుట్టినరోజు సందర్భంగా రూ.3లక్షలతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన వైరా లయన్స్‌క్లబ్‌లను మురళీకృష్ణ అభినందించారు. వైరాలోని రెండు లయన్స్‌క్లబ్‌లు కూడా సేవా మార్గంలో నడుస్తూ ప్రజల ఆదరణ పొందుతూన్నయని అన్నారు. వైరా కంటి హాస్పిటల్ ద్వారా కొన్ని లక్షల రూపాయలతో ఆపరేషన్ నిర్వహించామని తెలిపారు. అనంతరం వన మహోత్సవ కార్యక్రమంలో చెట్లను మురళీకృష్ణ నాటారు. ఈ కార్యక్రమంలో వైరా లయన్స్‌క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ సెక్రటరీ కోశాధికారులు అబ్బూరి రమేష్, మరికంటి రాంగోపాల్, ఉయ్యూరు రామకృష్ణ, జీఎస్టీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జోన్ చైర్మన్‌లు వుంద్రు వరలక్ష్మి, పెనుగొండ ఉపేందర్‌రావు, జిల్లా క్యాబినెట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్‌రావు, రీజియన్ సెక్రటరీ పాయల్ నాగేశ్వరరావు, వైరా మున్సిపాల్ చైర్మన్



సూతకాని జైపాల్, పిఆర్‌వో ఏపూరి రాజారావు, క్లబ్‌ల సభ్యులు పులి కృష్ణార్జున్‌రావు, నాళ్ళ నాగేశ్వరరావు, చెరుకూరి శ్రీనివాసరావు, మచ్చా రామారావు, మిట్టపల్లి నాగి, సూర్యదేవర శ్రీధర్, వీరారెడ్డి, చింతోజు నాగేశ్వరరావు, సీత, హనుమాయమ్మ, నూకల ప్రసాద్‌రావు, నూకల శ్రీనివాసరావు, షేక్ లాల్‌మహ్మద్, పిచ్చిరెడ్డి, గజ్జల కృష్ణమూర్తి, గంగవరపు కిషన్‌రాయి, కొల్లా రాంబాబు, యనమద్ది శ్రీనివాసరావు, మరికంటి శివ,కొమ్మినేని అశోక్, వుంద్రు అజయ్, జస్వంత్, వై.బుచ్చిరామారావు తదితరులు పాల్గొన్నారు.

# హాఫ్ మారథాన్‌లో కారేపల్లి

## కానిస్టేబుల్స్ ప్రతిభ

కారేపల్లి, జూలై 28,, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోని సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన



హాఫ్ మారథాన్ 21.1కిలోమీటర్ల పరుగు పందెంలో కారేపల్లి కానిస్టేబుల్స్ ప్రతిభ కనబరిచారు. కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టే బుల్స్ వెంకన్న, సీతారాములు, రమేష్‌లు పగురు పందాన్ని నిర్ణీత సమయంలో విజయ వంతంగా పూర్తి చేశారు. మారథాన్ నిర్వాహకులు వీరికి మెడల్స్ బహుకరించారు. పరుగు పం ధాన్ని విజయవంతంగా పూర్తి చేసిన కానిస్టేబుల్స్ వెంకన్న, సీతారా ములు, రమేష్‌లను సీఐ బి తిరుపతిరెడ్డి, ఎస్ఐ ఎన్ రాజారాం, స్టేషన్ సిబ్బందితో సహా మండలానికి చెందిన పలువురు అభినందించారు.

# ఎమ్మెల్యే కూనంనేనిని కలిసిన ఇమ్మడి

కారేపల్లి, జూలై 28,, ప్రభాతవార్త : మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, సీపీఐ మండల కార్యదర్శి బోల్ల రామస్వామి, నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, సీపీఐ మండల కార్యదర్శి బోల్ల రామస్వామిలు ఆదివారం కొత్తగూడెం ఎమ్మెల్యేని సాంబశివరావును కలిశారు. సింగరేణి మండలానికి సంబంధించి పోడు భూముల సమస్యలపై తమ వంతు ప్రయత్నం చేయాలని ఇమ్మడి కోరారు. ఈ కార్యక్రమంలో కారేపల్లికి చెందిన భవనాసి గణేషన తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ళు పంపే లింకులను క్లిక్ చేసి మోసపోవద్దు....

కారేపలి, జూలై 28, ప్రభాతవార్త : సైబర్ నేరగాళ్ళు వాట్‌షప్ గ్రూపులలో పంపే లింకులను ఎట్టి పరిస్దితులలోను క్లిక్ చేసి మోసపోవద్దని ఎస్ఐ ఎన్ రాజారామ్ సూచించారు. కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఆయన మాట్లాడుతూ.... ఎస్‌బిఐ పేరుతో, రైతురుణాల మాఫీ పేరుతో సైబర్ నేరగాళ్ళు ఇదే అదునుగా భావించి పలు రకాల పేక్ మేసేజ్ లింకులను పంపుతున్నారని, తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆ పేక్ మెసేజ్‌లు చూసి తమకు డబ్బులు వస్తాయని అత్యాశకు పోయి ఆ లింకులపై తెలియక క్లిక్ చేస్తే, వెంటనే క్లిక్ చేయవద్దని కోరారు. అదే విధంగా కొందరి నెంబర్లను సైబర్ నేరగాళ్ళు హ్యాక్ చేస్తున్నారని, తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటి సందర్బాలలో హ్యాకకు గురైనవారు, వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. అంతే గాక ఆ నెంబర్ వాడకుండా బ్లాక్‌లో పెట్టించి, ఇంకో సిమ్ తీసుకొని వేరే నెంబర్ వాడాలన్నారు. గ్రూపు అడ్మిన్‌లు కూడా ఈ పేక్ మెసేజ్‌లు, లింకుల పట్ల జాగ్రత్తలు వహించాలని, అలాంటి పేక్ మెసేజ్ పంపే వారి నెంబర్లను డిలీట్ చేయాలన్నారు. గ్రూపు సభ్యులను సైబర్ నేరస్తులు, నేరాల పట్ల అవగాహన కలిగించాలన్నారు. గ్రూపులో సభ్యులకు ఏమైఆన మెసేజ్‌ల పట్ల నష్టం జరిగితే , ఆ గ్రూపు అడ్మిన్ పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అందుకే గ్రూప్ అడ్మిన్‌లు ఈ విషయమై చాలా జాగ్రత్తగా ఉండాలని మితవు పలికారు.

# ఖమ్మం జిల్లాస్థాయిలో బెస్ట్ టీచర్ అవార్డు పొందిన విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులు

## ఉత్తమ టీచర్లు ఆది శ్రీలక్ష్మి, రాధాలక్ష్మి





వైరా,జులై28,ప్రభాతవార్త: వైరాలోని విజ్ఞాన్ పబ్లిక్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు శేషకుమార్ ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార సభలో ఉత్తమ టీచర్లుగా ఎంపికైన ఆది శ్రీలక్ష్మి, రాధాలక్ష్మిలకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా బెస్ట్ టీచర్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం జయప్రకాష్, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యారంగంలో పిల్లల భవిష్యత్తు కోసం తోడ్పడుతున్న ప్రైవేటు టీచర్లకి కృతజ్ఞతలు తెలిపారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- జనగామలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు**

**- ఇండ్లస్థలాల సమస్యను త్వరలో పరిష్కరిస్తాం**

**-ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి**



*జనగామ టౌన్, జూలై 28 (ప్రభాతవార్త) :*

జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ నుంచి వరంగల్ వెళ్లుతున్న ఆయనకు జనగామలో టీయుడబ్ల్యుజే -ఐజేయూ జిల్లా అధ్యక్షుడు ఇర్రి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి సురిగెల భిక్షపతి ఆధ్వర్యంలో జనగామ జర్నలిస్టులు ఘనస్వాగతం పలికారు. జనగామ ఆర్టీసీ చౌరస్తాలో పెద్దసంఖ్యలో చేరుకొని ఆయనకు శాలువాలు కప్పి ఆహ్వానం పలికారు. అనంతరం ఆయన అంబేద్కర్ విగ్రహనికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లా డుతూ జనగామ జిల్లాకేంద్రంలో జర్నలిస్టుల శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తా మని హామీ ఇచ్చారు. విలేకరులకు ఇండ్లస్థలాలు ఇచ్చే విషయమై సీఎం రేవం త్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరలో పంపిణీ జరిగేలా చూస్తామన్నారు. జర్న లిస్టులకు ఎలాంటి సమ్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకరావాలని తెలి పారు. అర్హు లందరికి అక్రిడిటేషన్ కార్డులు అందించడంతోపాటు పక్కా గృహాల నిర్మాణానికి కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# వర్షాలు వచ్చే..చెరువులు నిండకపాయే

**-వారం రోజులుగా చిరు జల్లులతోనే సరిపెడుతున్న వర్షం**

**-భారీ వర్షాలకోసం అన్నదాతల ఎదురుచూపు**

**-రైతు మోహంలో చిరునవ్వు కనబడేనా..!**

*మహబూబాబాద్,జూలై28,(ప్రభాతవార్త*

గత వారం రోజుల నుండి రాష్ట్రంలో భారీ వర్షాలు కురువడంతో కొన్ని జిల్లాలో చెరువులు అలుగు పోస్తున్నాయి. గోదావరి నది సైతం ప్రమాద హెచ్చరికలను దాటింది. ఇది ఇలా ఉంటే మహబూబాబాద్ జిల్లాలో దీనికి పూర్తి భిన్నంగా ఉంది. వారం రోజుల నుండి నిర్విరామంగా చిరుజల్లులతో వర్షం కురుస్తూనే ఉన్నా చెరువులు నిండకపోవడంతో రైతన్నలు దిగాలు చెందుతున్నారు. జిల్లాలో ఒకటి రెండు మండలాలు మినహా మిగిలిన మండలాల్లో చెరువులు నిండకపోవడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారు. చెరువులు నిండే భారీ వర్షాలు ఎప్పుడు పడుతాయోనని రైతులు ఎదురుచూస్తున్నారు. మరోవైపు పంటకాలం దాటి పోతుండడంతో రైతన్నలు దిగులు చెందుతున్నారు.



**-రైతు ఎస్.కె మీరాసాబ్:**

జిల్లాలోని చిన్నగూడూరు మండలం జయ్యారం గ్రామానికి చెందిన రైతు మీరాసాబ్ చిన్నచిన్న వర్షాలతో నారు పోసుకు న్నామని పెద్ద వర్షాలు వస్తే నాటు వేయాలని ఎదురు చూస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు చిన్నా వర్షాలే తప్పా ఒక్క భారీ వర్షం కూడా పడలేదు. చిరుజల్లులకు కనీసం భూమి అడుగు భాగం కూడా తడవక పోవడంతో బావుల్లో జల రాకపోవడంతో నీటి పారకానికి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు తెచ్చి నార్లు పోసుకున్నామని ఇలాగే వర్షాలు పడకపోతే తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సారెస్పి కాలువలతో చెరువులు నింపి రైతుల మోహంలో ఆనందాన్ని నింపాలని వేడుకుంటున్నారు.

**-రైతు, మాజీ వైస్ ఎంపిపి బానోత్ భద్రునాయక్:**



మున్సిపాలిటి పరిధిలో శనిగపురం గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపిపి, రైతు బానోత్ భద్రునాయక్ నారుపోసి చాలా రోజులవుతుందని తెలిపారు. సరైన వర్షాలు పడకపోవడంతో చెరువుల్లోకి నీరు రాలేదని చిన్న చిన్న గుంతలకు మాత్రమే నీరు వచ్చిందని నాట్లు వేద్దామంటే నీరు లేక పోవడం మరో వైపు నారు ముదిరి పోవడంతో ఎం చేయాలో దిక్కుతోచని స్థితిలో పడ్డామని అన్నారు. ప్రతి రోజు దేవుళ్లను మొక్కుతూనే ఉన్నామని ఎదో ఒక సమయంలో భారీ వర్షం వస్తుందోనని వెయ్యికళ్లతో ఎదురు చూస్తున్నట్లు తెలిపారు.

## మానవాళి మనుగడకు
# చెట్లే జీవనాధారం...

**-కాటారం అటవీశాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవం...**

**-మొక్కలు నాటి ఆదర్శంగా నిలిచిన అటవీశాఖ అధికారులు...**

*కాటారం, జూలై 28, (ప్రభాతవార్త*



మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని కాటారం అటవీశాఖ ఇన్చార్జ్ అధికారి కిరణ్ కుమార్ అన్నారు. కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన గురుకుల బాలుర పాఠశాల కళాశాల ఆవరణలో సిబ్బంది, విద్యార్థులతో కలిసి ఆదివారం వనమహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడుపై ఉందన్నారు. మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని కోరారు. కాలుష్యం వల్ల అనేక శ్వాసకోశ వ్యాధుల భారినపడి అనేకమంది ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కాలుష్య నివారణలో సంపూర్ణ ఆరోగ్యం అలవడుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి వాతావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాటారం డిప్యూటీ రేంజ్ అధికారి సురేందర్ నాయక్, యామన్‌పల్లి, చింతకాని, దామరకుంట సెక్షన్ అధికారులు సుమన్, అర్చన, చంద్రశేఖర్, కాటారం బీట్ అధికారి అశోక్, అటవీశాఖ సిబ్బంది జయలక్ష్మి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగాలకు దరఖాస్తులు

**ఈ నెల 29,30 తేదీలలో ఇంటర్వూలు**

*ములుగు, జూలై 28, (ప్రభాతవార్త :*

సిఎస్‌సి హెల్త్ కేర్ వెల్ నెస్ సర్వీసెస్ సంస్థలో ల్యాబ్ టెక్నీషియన్స్ (ప్లెబోటమిస్ట్) ఉద్యోగానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందని డివిజనల్ మేనేజర్ రామంచ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నందు రిజిష్టర్ అయిన కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు చేయుటకు ఎంఎల్‌టి/డిఎంఎల్‌టి/జియన్ఎం/ఏఎన్ఎం/డిగ్రీ కోర్సు చేసిన వారు అర్హులని పేర్కొ న్నారు.0 ఈ నెల 29, 30 తేదీలలో ఉదయం 10 గంటల నుండి సాయ ంత్రం 4 గంటల వరకు జిల్లా కేంద్రం కార్యాలయంలోని ఎస్‌బిఐ రోడ్డు, పాత బిఎస్‌పి కార్యాలయంలో ముఖాముఖి పరీక్షలు నిర్వ హించబడుతాయని తదుపరి వివరాల కోసం 9652076728 నెంబరు కు సంప్రదించాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేదలకు న్యాయం

**-కష్టపడే తత్వం గల వ్యక్తి బెల్లయ్యనాయక్**

**-గజమాలతో సత్కరించిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు**

*మహబూబాబాద్,జూలై28,(ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేద బడుగు,బలహీన వర్గాలకు సరైన న్యాయం దక్కుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర షెడ్యుల్ ట్రైబల్ కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా తేజావత్ బెల్లయ్యనాయక్ నియామకం అయిన తర్వాత తొలిసారి మహబూబాబాద్‌కు వచ్చిన నేపథ్యంలో ఆదివారం



స్థానిక బ్రహ్మంగారి ఆలయ మందిరంలో జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి అధ్యక్షత వహించగా రాష్ట్ర ఎస్టిసెల్ కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ కష్టపడే తత్వం గల మనసున్న వ్యక్తి బెల్లన్న అని కొనియాడారు. గత 30 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేశారని పార్టీ కష్టకాలంలో అండగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ చేపట్టిన జోడోయాత్రలో రాహుల్ వెన్నంటు ఉంటూ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేశారన్నారు. అంతేగాకుండా గత అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబాబాద్ అసెంబ్లీ నుండి బెల్లయ్యనాయక్‌తో పాటు బలరాంనాయక్, నేను టికెట్ కోరగా అధినాయకత్వం నాకు టికెట్ కేటాయించిన తర్వాత మొదటగా బెల్లన్న వద్దకు వెళ్లి మద్దతు కోరగా తాను శుభాకాంక్షలు తెలిపి నీ గెలుపు కొరకు కృషిచేస్తానని హామీ ఇవ్వడంతో పాటు ప్రచార కార్యక్రమంలో పాల్గొని పార్టీని విజయతీరాలకు చేర్చారని అన్నారు. గత ప్రభుత్వంలో రైతుకు చెందిన భూములను బిఆర్ఎస్ నాయకులపై చేర్చుకొని రైతుబంధు తీసుకున్నారని ఆరోపించారు. ప్రస్తుతం అలాంటి అవకతవకలకు చోటు లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రణాళిక బద్ధంగా పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. -బెల్లయ్యనాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ నుండి ఏ అభివృద్ధి పని వచ్చిన మొదటి ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధిలో కృషిచేస్తానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉన్నారని అమలు చేసి తీరుతారని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్‌గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా పని మొదలు పెట్టామని 300సీట్లకు తగ్గకుండా గెలిచి తీరుతామని అన్నారు. గత పదేండ్ల పాలనలో కనీసం ఫోన్‌లో కూడా మాట్లాడలేని పరిస్థితి నెలకొందని ఎవరు ఎప్పుడు హాక్ చేస్తున్నారో అయోమయ పరిస్థితిలో ఉన్నారని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని ప్రజలందరు నిర్భయంగా మాట్లాడుకుంటున్నారని టిఆర్ఎస్ హయాంలో ప్రజల ఫోన్లను సైతం హాక్ చేసిన నీచపు చరిత్ర ఆ పార్టీదని అన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఈ ప్రాంతానికి చెందిన గిరిజన మంత్రి అయి ఉండి కనీసం గిరిజనులకు నిధులు కూడా తీసుకురాలేకపోయిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఒక్క గిరిజనులకే 407కోట్లు నిధులు తీసుకరావడం జరిగిందన్నారు. పార్టీ నాయకులందరు సమన్వయంతో పనిచేయాలని చిన్నచిన్న లోపాలను సరిదిద్దుకొని పార్టీ బలోపేతానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ డిసిసి



అధ్యక్షుడు గత 45సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీనే అంటిపెట్టుకొని ఉన్నారని ఏ పదవి దక్కకున్నా పార్టీ కష్టకాలంలో అండగా ఉంటూ తన సొంత ఖర్చులతో అనేక కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీ రావడానికి అహర్నిశలు కృషిచేశారని అన్నారు. వారికి పార్టీలో సముచిత స్థానం కల్పించాలని హైకమాండ్‌ను కోరుతున్నట్లు తెలిపారు. అనంతరం బెల్లయ్యనాయక్, వారి సతీమణి సుజాతలను గజమాల, శాలువాతో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ గల పార్టీ కాబట్టి మానుకోట అభివృద్ధి పనుల నిమిత్తం జిల్లా డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్యే ద్వారానే రావాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఈ సన్మాన సభలో అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్, భూక్యా శ్రీను, పట్టణ అధ్యక్షులు ఘనపురం అంజయ్య, దస్రునాయక్, జెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, గుగులోతు కిషన్‌నాయక్, గుగ్గిళ్ల పీరయ్య, ఓబిసి పట్టణ అధ్యక్షుడు లింగాల వీరభద్రం, ఎం.డి హరుణ్, రవి, రాజేందర్‌గౌడ్, కొండ్ర ఎల్లయ్య, గుంజె హన్మంతు, సత్యమనోరమ, దేవి, లక్ష్మి, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పాఠశాల పక్కనే పందుల షెడ్డు

దుర్వాసనతో తల్లడిల్లిపోతున్న పిల్లలు,పంతుళ్లు

బడిలో చదవాలంటే భరించలేని వాసన

అన్నం తినలేక అవస్థలు పడుతున్న వైనం

పాఠశాల గ్రౌండ్‌లో నర్సరీ పెంచడంతో విపరీతమైన దోమల బెడద

సమస్యలకు నిలయంగా మారిన ప్రభుత్వ పాఠశాల

చదువులెలా సాగాలి సార్లూ అంటూ వాపోతున్న విద్యార్థులు

ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు

దిక్కుతోచని స్థితిలో గడుపుతున్న విద్యార్థులు





**చింతపల్లి, 28జూలై, ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా కురంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పాఠశాల ఆవరణ పక్కనే కొందరు వ్యక్తులు పందుల షెడ్డు ఏర్పాటు చేశారు. ఈ షెడ్డునుండి వచ్చే దుర్వాసనకు విద్యార్థులు చదవలేక, మద్యాహ్న భోజనం చేయలేక వాంతులు చేసుకుంటున్నారు. బడి వేళల్లో గేటు ఓపెన్ చేసి పెడితే పాఠశాలలో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. ఇదే విషయమై పలుమార్లు పాఠశాల సిబ్బంది అధికారులకు తెలియజేసినా పట్టించుకోకపోవడంతో పిల్లలు, పంతుళ్ల దిక్కు తోచని స్థితిలో పడిపోయారు. అంతే కాకుండా పాఠశాల ఆవరణలో స్కూల్ బిల్డింగ్ నిర్మాణానికి సుమారు 2 సంవత్సరాల కింద ఇసుక పోశారు. ఇప్పటివరకు బిల్డింగ్ నిర్మాణ పనులు పూర్తి చేయలేదు. ఇవన్నీ చాలవన్నట్లు స్కూల్ గ్రౌండ్‌లో నర్సరీ కూడా ఏర్పాటు చేయడంతో పిల్లలు ఆడుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. నర్సరీవలన దోమలు వ్యాప్తి చెందడంతో ఇబ్బంది పడుతున్నారు. ఒక పక్క పందుల షెడ్డునుండి వెలువడే దుర్వాసన, మరోపక్క దోమల బెడద, పందుల స్వైరవిహారంతో కంపు కొడుతున్న గ్రౌండ్ ఇలా పాఠశాల మొత్తం సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతుంటే మా చదువులు ఎలా సాగాలి సార్లూ అని విద్యార్థులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పాఠశాల ఆవరణలో ఉన్న నర్సరీ, పక్కనే ఉన్న పందుల షెడ్డును తొలగించి, నిర్మాణం కాకుండా ఉన్న భవనాన్ని త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు ఎలాంటి ఆటంకం లేకుండా చదువులకు సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని, గ్రామ ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.



## బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవిస్తే కఠిన చర్యలు

-డీఎస్పీ శివరాంరెడ్డి

**ప్రభాతవార్త, ప్రతినిధి, నల్గొండ జూలై 28 :**



జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ ఆదేశాల మేరకు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే కిన చర్యలు తప్పవని నల్గొండ డీఎస్పీ కే. శివరాంరెడ్డి హెచ్చరించారు. శనివారం రాత్రి నల్గొండ పట్టణ పరిధిలోని బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసు నమోదు చేయడంతో పాటుగా వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. మద్యపానం సేవించడంతో పాటు రాత్రి సమయాలలో ద్విచక్రవాహనాలతో రోడ్లపై హల్‌చల్ చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజలకు రక్షణ కల్పించే విషంలో పోలీసులతో సహకరించాలని ఆయన కోరారు. ఇకపై ప్రతినిత్యం పట్టణంలోని వన్ టౌన్, టూ టౌన్, రూరల్ పోలీసు స్టేషన్‌ల పరిదిలో బహిరంగ మద్యపానం చేసే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని తెలిపారు. ఎక్కడైనా, ఎవరైనా బహిరంగప్రదేశాలలో మద్యం సేవించే వారి వివరాలను డయల్ 100 ద్వారా సమాచారం ఇస్తే వెంటనే అక్కడకు చేరుకుని వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. నియంత్రణలో పోలీసులకు ప్రజలంతా సహకరించాలని కోరారు. శనివారం రాత్రి ఇద్దరు సీఐలు, పలువురు పోలీసు సిబ్బందితో 11 బృందాలుగా పట్టణంలో బహిరంగ మద్యపానం సేవిస్తున్న 50 మందిని గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు వారిపై కేసులు నమోదు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా రాత్రి సమయాలలో ఇబ్బందులకు విరుద్ధంగా ద్విచక్రవాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయడంతో పాటు నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై రోడ్లపై హల్‌చల్ చేస్తూ వారి వద్ద నుంచి 54 బైక్లను స్వాధీనం చేసుకుని కుటుంబసభ్యుల సమక్షంలో పోలీసు స్టేషన్‌లో కౌన్సిలింగ్ ఇచ్చారు. వన్ టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, టూ టౌన్ సీఐ డానియేలు, ఎస్సైలు సందీప్‌రెడ్డి, రాజు, శ్రీను, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## దివిస్ ల్యాబోరెటర్సీ అండ్ గ్రామాల అభివృద్ధికి పూనుకోవడం అభినందనీయం

-ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

**వలిగొండ, ప్రభాతవార్త :**



చౌటుప్పల్ మండలంలోని దివిస్ ల్యాబోరేటర్స్ యాజమాన్య మండలంలోని వివిధ గ్రామాలలో మౌళిక వసతులు కల్పించడం అబినందనీయమని భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పహిల్వాన్‌పురం, రెడ్లరేపాక, పులిగిల్ల, గొలిగూడెం, తుర్కపల్లి, గోపరాజుపల్లి, గుర్నాత్‌పల్లి గ్రామాలకు దివిస్ సౌజన్యంఓ వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు చేయగా ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడుతూ .. దివిస్ ల్యాబోరేటర్సీ యాజమాన్యం ఏర్పాటు చేసి త్రాగునీరు అందించినందుకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి దివిస్ యాజమాన్యం మున్ముందు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివిస్ ప్రతినిధులు ఎస్.సాయి, క్రిష్ణ, వీ.వంశీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, డీసీసీ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి, నూతి రమేష్, గరిసే రవి, కుంభం విద్యాసాగర్‌రెడ్డి, వెంకట్‌పాపిరెడ్డి పాల్గొన్నారు.



## పల్లెపహాడ్‌లో ఘనంగా పోచమ్మ తల్లి బోనాల పండుగ

**తుర్కపల్లి, ప్రభాతవార్త :** తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల పండుగను మాజీ సర్పంచ్ సొక్కుల మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగవైభంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించుకుని భక్తిశ్రద్ధలతో నైవేద్యాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అనంతారంలో ఘనంగా శ్రీమారెమ్మ అమ్మవారి బోనాల జాతర

**భువనగిరి రూరల్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అనంతారం గ్రామంలో ఆదివారం శ్రీమారమ్మ అమ్మవారి బోనాల పండుగను అంగరంగవైభవంగా నిర్వహించారు. మహిళలు మారెమ్మ అమ్మవారికి అధిక సంఖ్యలో బోనాలను ఊరేగిస్తూ అమ్మవారి ఆలయంలో బోనాలు, నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిందం మల్లికార్జున్, మాజీ ఉపసర్పంచ్ విఠల్ వెంకటేష్, మాజీ ఎంపీటీసీ సామల వెంకటేష్, పక్కీరు కొండల్‌రెడ్డి, వంగేటి బాల్‌రెడ్డి, వంగేటి ప్రభాకర్‌రెడ్డి, మొగుళ్ల అంజిరెడ్డి, విఠల్ శ్రీకాంత్, సామల చందు, దినేష్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం.. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుదాం



**నార్కట్‌పల్లి, జులై 28 ప్రభాతవార్త**

రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డిల సూచనలతో ఆదివారం మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలోని జిల్లా పిరషత్ ఉన్నత పాఠశాలలో చుటు ప్రక్కల గ్రామల నుండి ప్రైవేటు పాఠశాలలకు పిల్లలను పంపుతున్న తల్లిదండ్రులతో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈఓ భిక్షపతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని, మంత్రి కోమటిరెడ్డి సహకారంతో పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా డిజిటల్ కాల్సఉలు, కంపూటర్లు అన్ని హంగులతో డైనింగ్ హాల్, క్రీడా మైదానం, సకల సదుపాయాలతో తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయులు కూడా ఎంతో కృషి చేసి విద్యార్ధులకు నాణ్యమైన విద్యను అందించి పాఠశాలకు గుర్తింపు తేవాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ నరసింహ, మాజి ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, బొడిగె నరసింహ, మాజి సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, యాదవ సంఘం అధ్యక్షుడు నల్లబోతు సత్తయ్య, నకిరేకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొడిగె స్వామి, మాజి ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, మాజి వార్డు సభ్యులు సోమనబోయిన యాదయ్య, చెరుపల్లి రఘుపతి, చిరుమర్తి నరసింహ, మేడి గోపాల్, ఈపూరి నరసింహ, హాస్టల్ వార్డెన్ సౌజన్య, సంఘ బంధం అధ్యక్షురాలు ముంత అనిత, మోదుగు శేఖర్ రెడ్డి, కొంపల్లి సైదులు, పున్న నాగార్జున, మేడి వెంకన్న, చిరుమర్తి అశోక్, గ్రామ ప్రముఖులు, నాయకులు, యువజన నాయకులు, మహిళా సంఘం సభ్యులు, బ్రాహ్మణ వెల్లెంల, కొత్తగూడెం, ఔరవాణి, అప్పాజిపేట, గంగోరి గూడెం, రత్తిపల్లి, చౌడంపల్లి గ్రామాల నుండి ప్రైవేటు స్కూళ్ళకు పంపిస్తున్న విద్యార్ధుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు

**నార్కట్‌పల్లి, జులై 28 ప్రభాతవార్త**



నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన దోసపాటి రఘు ఆదివారం ఉప్పలమ్మ పండుగను నిర్వహించారు. మాజి గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి హ ఆజరయి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట మాజి సర్పంచ్ మల్గ బాలకృష్ణ, మట్టిపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.